సూర్య
www.suryaa.com
శనివారం 11 , మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



2లో..

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ వన్నీ అబద్ధాలు : మంద కృష్ణ మాదిగ

రద్దు ఉండదని మోడీ తెలిపారు

మాదిగ బిడ్డల భవిష్యత్తు కోసం.. బిజెపిని గెలిపించాలి

కేసీఆర్, రేవంత్ ఇద్దరూ మోసగాళ్ళే


మోడీ తోనే అభివృద్ధి- సామాజిక న్యాయం

వినోద్ రావు గెలుపుకు పిలుపు



2 లో

**ఖమ్మం సూర్య బ్యూరో :** ఇప్పటివరకు అనేక పార్టీలు మాదిగలను మోసం చేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమే మాదిగలకు అండగా నిలిచారని, మాదిగ బిడ్డల భవిష్యత్ కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల రద్దంటూ కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ మోసగాళ్లేనని చెబుతూ వారిద్దరూ మాదిగల గురించి, తన గురించి గతంలో అన్న వీడియో క్లిప్స్ ను వినిపించారు.



## మీడియా అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా పత్రికల్లో ప్రకటనలు వేయరాదు



2లో..

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో): భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో

## లోకసభ ఎన్నికల నేపద్యంలో మద్యం దుకాణాలు బంద్

### నగరంలో 144 సెక్షన్ అమలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):**
ఈ నెల 13 వ తేదిన జరగనున్న లోకసభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు.



4లో..

## ఒక్క అవకాశం ఇవ్వండి

ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడండి.

నేను పక్కా లోకల్ బి.జే.పి ఎంపి అభ్యర్ధి తాండ్ర

బిజేపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్.. భారీగా హజరైన ప్రజలు

తెదెపా,జనసేన,ఎం.ఆర్.పి.ఎస్ మద్దత్తు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెదెపా,జనసేన జండాలు



2లో..

# జయంతి వీరప్పన్

ఆ వీరప్పన్ ఏనుగు దంతాల స్మగ్లింగ్ చేస్తే, ఈ వీరప్పన్ రేషన్ బియ్యాన్ని స్మగ్లింగ్ చేస్తాడు.


ఆయన అడవులలో దాక్కుంటే, ఈయన జయంతి నుండే దర్జాగా దందా చేస్తాడు.

ఆయన ఒక్కడే... ఈయనకు ముగ్గురు అండ

కుటుంబం మొత్తం ఇదే దందా.. అన్న, తమ్ముళ్ళ అనుబందం.

కల్లూరు,పెనుబల్లి,వేంసూరు మండలాల నుండి జయంతికి కదులుతున్న పేదల బియ్యం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
జయంతి వీరప్పన్ ఎవరో తెలుసా..?, జయంతి వీరప్పన్ ఎవరా అనుకుంటున్నారా..? విరప్పన్ ఏనుగు దంతాలు, గందపు చెక్కలను అడవులలో దాక్కుని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తే .ఈ వీరప్పన్న రాష్ట్ర సరిహద్దులలోని జయంతి అనే గ్రామంలో ఉంటూ రేషన్ దందా చేస్తూ కోట్లకు పడగలెత్తాడు. ఆ వీరప్పన్ దాక్కుని దందా చేస్తే,ఈ వీరప్పన్ దర్జాగా




4 లో

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ వన్నీ అబద్ధాలు: మంద కృష్ణ మాదిగ

మొదటిపేజీ తరువాయి

బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేయవద్దని మాదిగలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బీజేపీ కే మాదిగల మద్దతు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సంయుక్తంగా బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం లో నిర్వహించిన భారీ సదస్సుకు హెలికాప్టర్ లో వచ్చిన అయన ముఖ్యఅతిథిగా హాజరై గంట పాటు ఉద్విగ్నంగా మాట్లాడారు. వడదెబ్బ కారణంగా జ్వరంతో ఉన్నప్పటికీ వినోద్ రావు మందకృష్ణ మాదిగకు హెలిప్యాడ్ లో ఘన స్వాగతం పలికి అయన సమక్షంలో జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మంద కృష్ణ మాదిగ, వినోద్ రావు అనుకూల నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది. కర్ణాటక, తమిళనాడు, ఏపీ, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూటమి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం వల్ల ఖమ్మం రావడంలో ఆలస్యమైందని ఎలాగైనా ఖమ్మం రావాలని పట్టుబట్టి వచ్చినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. సోదర సమానుడైన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు గెలిపించాల్సిన బాధ్యత మాదిగ సమాజం ఉందని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ ఈసారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇతర పార్టీలకు ఓటు వేసినా మనకు మేలు జరగలేదన్నారు. మోడీ ని ప్రధాని చేయాలంటే ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద రావు కూడా గెలవాలన్నారు. బిజెపి గెలుపు మాదిగల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా జాతి బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు. మాదిగలకు గతంలో ఏదైనా మేలు జరిగిందంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలోనని వివరించారు. 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నానని చెప్పారు. పార్లమెంట్ సభ్యుని ఎంపీ హోదా కంటే ఏబిసిడి వర్గీకరణ ముఖ్యమన్నారు. రాజ్యసభను కూడా తిరస్కరించాన న్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, రాహల్ గాంధీ వర్గీకరణ కోసం ఎటువంటి మేలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత మోసగాడో ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అంతే మోసగాడని మండిపడ్డారు. పూటకొక రాజకీయం చేస్తారని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేయలేదని విమర్శించారు. దళిత సీఎం చేయలేదని, డిప్యూటీ సీఎం రాజయ్య ను బర్తరఫ్ చేశారని, దళితులకు భూ పంపిణీ చేయలేదన్నారు. వాటిని ప్రశ్నించినందుకు కక్ష కట్టి రెండుసార్లు జైల్లో పెట్టించారని మండిపడ్డారు. జైల్లో ఉన్న విషయాన్ని నాడు అసెంబ్లీలో బిజెపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడారని తెలిపారు. ఆ సమయంలో కెసిఆర్ అహంకారతో మాట్లాడుతూ వందకు వంద శాతం కృష్ణ మాదిగను అణిచివేస్తామని మాట్లాడారని ఆ వాయిస్ ను కృష్ణ మాదిగ సభలో వినిపించారు. అంతేగాక కెసిఆర్ తన మంత్రివర్గంలో మాదిగలో ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ప్రధాన మంత్రి మోడీ హయాంలో మాదిగ



బిడ్డలైన చిత్రదుర్గ ఎంపీ నారాయణస్వామి నీ కేంద్ర మంత్రి చేశారని, తమిళనాడులో ఎమ్మెల్యే గా ఓడిపోయిన మురుగన్ ను కేంద్ర మంత్రి చేశారని వివరించారు. సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానంలో జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే , ఎంపీగా గెలిచేందుకు మాదిగలు ఎంతో సహకరించారని ఓ సదస్సులో ఆయనే స్వయంగా చెప్పారని చెప్పారని కృష్ణ మాదిగ సంబంధిత ఆడియో వాయిస్ ను సభలో వినిపించారు. ఆయన ఎదుగుదలకు మాదిగలు కారణమైతే పార్లమెంట్ ఎన్నికల్లో దామాషా ప్రకారం పెద్దపల్లి, నాగర్ కర్నూల్, వరంగల్ ఎంపి స్థానాలు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక మాదిగలకు రావాల్సిన సీట్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జూలై 8న వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడీని కలిసి వర్గీకరణ కోసం వినత్రి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే ఆయన చదివి వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. అయితే ఈ విషయాన్ని తన కుల సంఘం సదస్సుకు వచ్చి చెప్పాలని కోరడంతో నవంబర్ 11 హైదరాబాద్ లోని సదస్సుకు వచ్చి చెప్పారని గుర్తు చేశారు. కోర్టు జడ్జిమెంట్ త్వరలోనే వస్తుందని కృష్ణ మాదిగ తెలిపారు. మాదిగ బిడ్డల వంద తరాల భవిష్యత్తు కోసం బిజెపికి అండగా నిలవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోను మాదిగలకు ఎంపీ సీట్లు ఇచ్చారని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ తనకు రాజ్యాంగం అంటే బైబిల్, కురాన్ భగవద్గీత మూడు కలిపి నంతా సమానమన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు రాజ్యాంగం మార్చేది లేదని, రిజర్వేషన్ జోలికి వెళ్ళేది లేదని తేల్చి చెప్పారన్నారు. అయినా ప్రతిపక్షాలు వారికి ఎటువంటి సమస్య దొరకక రిజర్వేషన్ రద్దు అంశాన్ని గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు అగ్రకులాల ప్రధాని చేశారని, బిజెపి పార్టీ మాత్రమే ఓబిసి అయిన మోడీ ని ప్రధాని చేశారన్నారు. అలాంటి వ్యక్తి రిజర్వేషన్లను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. భారత్ మాతాకీ జై అంటూ స్త్రీలను గౌరవించి 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తు చేశారు. దళిత, గిరిజన , బలహీన వర్గాలను తప్పు దోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని కృష్ణ మాదిగ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగం బలహీన పడిందన్నారు. జమ్ము



కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం దేశం మొత్తం అమలు చేసేందుకు మోడీ కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు న్యాయం చేసేది బిజెపి మాత్రమే అన్నారు. పదేళ్లలో మన్మోహన్ 10 ఏళ్ల మోడీ పాలన పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. ఓ

దళిత బిడ్డ, ఆదివాసి బిడ్డ ను మోడీ హయాంలో రాష్ట్రపతి చేశారన్నారు. ప్రధాన మంత్రి మోడీ మంత్రివర్గంలో 77 మంది లో 47 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలే అన్నారు. పాకిస్తాన్ ఆటలు సాగనివ్వలేదని, భవిష్యత్తులో చైనా ను ఎదుర్కొనేది మోడీ మాత్రమే అన్నారు. మూడోసారి ప్రధానిగా మోడీ కావాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం అభినందనీయమన్నారు. ఆయనను హమారా చోట బాయ్ అని ప్రధాని మోడీ అక్కున చేర్చుకుంటారని తెలిపారు. ప్రజల మధ్య ఉండి పోరాడే వారు విజయం సాధిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన ఎంఆర్పిఎస్ వంటి మంచి మనసు ఉన్న వారు ఒక్కటి అవుతున్నారని అన్నారు. మన గర్వం పడేటట్టు ఖమ్మం లేదని సమగ్ర అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ సమస్యల కంటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే వారి కుటుంబం ఆస్తులు పెరుగుతాయని మన జీవితాలు బాగుపడమన్నారు. మన జీవితాలను మనమే బాగు చేసుకుందామని , గ్రామాలు పట్టణాలు కూడా బాగు చేసుకోవాలన్నారు. పది మంది కేంద్ర మంత్రులు తనకు స్వయంగా తెలుసని, 100 మంది ఐటీ ఇండస్ట్రీస్ వారితో మాట్లాడి ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పుడే మా పార్టీ అధ్యక్షుడు చెప్పారని కాంగ్రెస్ పోలింగ్ కోసం పైసలు పంచుతుంటే బిజెపి వారు ఎన్నికల ప్రచారానికి వెళ్తే స్థానిక ప్రజలే స్వచ్ఛందంగా సహాయం చేస్తామని ముందుకు రావడం ఓటర్లు గమనించాలన్నారు. గతంలో పాలన చేసిన కాంగ్రెస్ కు చేతకాక మాయమాటలు చెబుతూ రిజర్వేషన్లు రద్దని ప్రచారం చేస్తుందని అటువంటిది ఏమీ ఉండదని మోడీ హామీ ఇచ్చారని వినోద్ రావు తెలియజేశారు. ప్రత్యేక హెలికాప్టర్లో ఖమ్మం చేరుకున్న కృష్ణ మాదిగ సదస్సు అనంతరం వరంగల్ వెళ్లిపోయారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకుడు దేవకి వాసుదేవ్ రావు, దళిత మోర్చా అధ్యక్షుడు సుదర్శన్, టిడిపి నాయకులు కేతినేని హరీష్, స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి ఉపాధ్యక్షుడు అశోక్ , హనుమంతరావు, నాగరాజు, నరసింహారావు, ఎం ఎస్ పి నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

### సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ఒక్క అవకాశం ఇవ్వండి, ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానంటూ ఓటరు ఓటు అభ్యర్థిస్తున్నారు బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు. బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీను పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగస్వామిల అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పాత సెంటర్ నుండి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి తెలుగుదేశం, జనసేన ,ఎం ఆర్ పి ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా ఆయా పార్టీల జండాలతో ర్యాలీకి మద్దతుగా వచ్చారు. అనంతరం రింగ్ సెంటర్లో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ మంచి వాళ్ళందరూ ఒక దగ్గర ఉంటే, మంచి పనులు జరుగుతాయని, ఖమ్మం అభివృద్ధి కావాలంటే కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత పాలకుల హయాంలో ఖమ్మం జిల్లాలో కాలేజ్ లు,ఆసుపత్రులు,ఐటి ఇండస్ట్రీ, రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు లాంటి మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయారని, భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే, ఖమ్మం ఏం పాపం చేసిందని ప్రశ్నించారు.ఖమ్మంలో నూతనంగా ఒక ఆసుపత్రి నిర్మాణం జరగలేదని,గత పాలకులు సత్తుపల్లి అభివృద్ధి ని మరిచారని విమర్శించారు.సత్తుపల్లి, అశ్వారావుపేట లో పామాయిల్ సాగు జరుగుతున్నా ఆ రైతులకు ప్రోత్సాహం లేదని, తనను గెలిపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అండతో ఖమ్మం జిల్లాలో పామాయిల్ బోర్డు ఏర్పాటు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల హయాంలో మంత్రులు ,ఐ.ఏ.ఎస్ అధికారులు సందర్శనకు వచ్చి పేదల కష్టాలు తెలుసుకుంటే సమస్యలు తీరేవని, అటువంటి ప్రణాళికలు ఏవి చేయలేదని మండిపడ్డారు.మూడు నెలల నుండి జిల్లాలో తిరుగుతున్నానాని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, తాను గెలిచిన మరుక్షణమే పేదలకు మంచి చేయటానికి, సమస్యలు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మరొక్కసారి నరేంద్ర మోడిని గెలిపించాలని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.నేను మీ వాడినని ,ఈ గడ్డ బిడ్డనని, ఆదరించాని.నేను ఎంపి అయితే మీరంతా అయినట్లేనన్నారు,సమిష్టిగా అందరూ కలిసి ఆదరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటునానన్నారు.మీరు ఓటు వేయటమే కాకుండా మరో పదిమందితో ఓటు వేసేలా ప్రోత్సహించాలని ప్రార్థించారు.

### బోండాలు వేసి చపాతీలు చేసి ఆకర్షించిన తాండ్ర

ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండ్ర వినోద్ రావు ఓ టిఫిన్ సెంటర్లో బోండాలు వేసి, చపాతీలు చేసి ఓటర్లను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వర రావు, నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీను, సుదర్శన్ మిశ్రా, భాస్కర్ణి వీరంరాజు, ఆచంట నాగ స్వామి, మల్లూరి మోహన్, చందు, పొట్రు రామారావు, విజయ్, తెలుగుదేశం, జనసేన, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### ఎన్నికల పరిశీలకులు డాక్టర్ సంజయ్ జీ.కోల్టే

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఓటుహక్కు వున్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును ఈ నెల 13న వినియోగించుకోవాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. శుక్రవారం ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి స్వీప్ కార్యాచరణ లో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఐడిఓసి లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో చేపట్టిన బైక్ ర్యాలీని నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో రిటర్నింగ్ అధికారి తో పాటు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని, శ్రీ శ్రీ సర్కిల్, జెడ్పి సర్కిల్ గుండా ప్రధాన రహదారి వెంట కొనసాగి, పెవిలియన్ గ్రౌండ్ వద్ద ముగిసింది. దారిపొడవునా ప్రజాస్వామ్యం, ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ సాగిన ర్యాలీలో జెడ్పి సెంటర్ వద్ద యువత దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ర్యాలీ ముగింపు సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వద్ద రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 13న పోలింగ్ విషయమై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, జనాభాలో 140 కోట్లతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న భారతదేశం అని అన్నారు. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో ఎన్నికలు ఎలా జరుగుతాయి అని ప్రపంచదేశాల చూపు మనపైనే ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని, ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓట్ల పండుగలో ప్రతిఒక్కరు తమ ఓటు వేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా జరుగుతున్నట్లు, దీనిని మేధావులు ఆలోచించాలని, దయచేసి ఓటుహక్కు ఉన్న వారు, తమ ఓటుహక్కు ఎక్కడ ఉంటే అక్కడ తప్పక వినియోగించుకోవాలని అన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ 96 శాతం పూర్తి చేసినట్లు, ఓటరు స్లిప్పు తీసుకొనని వారు, తమ ఓటు పోలింగ్ కేంద్రంలో నమోదై ఉంటే చాలని, వెళ్లి ఓటు వేయవచని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది, యువత పాల్గొన్నారు







# స్వలాభం కోసం మందా కృష్ణ బిజేపికి మద్దతు

### - దళితులంతా కాంగ్రెస్ వైపే
### ఎస్.సి సెల్ అధ్యక్షుడు బొందయ్య

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్వలాభం ఆషించే మందా కృష్ణ మాదిగ బిజెపికి మద్దతు తెలుపుతున్నాడని, దళితులకు బిజెపి ఏం చేసిందని ఓటు వేయాలని ప్రశ్నించారు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు ఐ.శ్రీను అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి , బొందయ్య లు పాల్గొన్నారు.ఎం.ఎల్.ఎ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిర్ణయాన్ని ఖండిస్తున్నామని ,ఇది దురదృష్టకరమైన సంఘటనని, కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టుతున్న బిజెపి పార్టీని రానున్న ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలన్నారు. ఎస్సీలు తారతమ్యాలు లేకుండా కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించాలని. కాంగ్రెస్ పార్టీ అందరికీ సమాన అవకాశాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని సూచించారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ కోసం ఎస్సీలందరం కలిసి పని చేద్దామని, అసెంబ్లీలో వచ్చిన మెజారిటీ కంటే అత్యధిక మెజార్టీ సాధిద్దాం అని పిలుపునిచ్చారు. బొందయ్య మాట్లాడుతూ బిజెపి ఒక విషవృక్షమని, దానికి ఓటు వేయాల్సిన అవసరం దళిత సమాజానికి లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం దళిత డిక్లరేషన్ ఇచ్చిందని ,బిజెపి ఉన్న రిజర్వేషన్లు తీసేస్తానంటుందని, ఏ విధంగా బిజెపికి మంద కృష్ణ మాదిగ మద్దతు తెలుపుతున్నారో దళిత సమాజం ఆలోచించాలన్నారు.దళిత రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి



ఉందని,బిజెపి మంత్రులు బహిరంగ సమావేశాల్లోనే రిజర్వేషన్లు తీసేస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడుతున్నారని,బిజెపి పాలిత రాష్ట్రాలలోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని,దళితులు స్వేచ్ఛగా మాట్లాడడానికి, తిరగడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు.జాతీయ జెండాను గౌరవించని ఆర్ఎస్ఎస్ కన్ను సన్నల్లో బిజెపి పని చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీలో దళితులకు ఏనాడు అన్యాయం జరగలేదని, సామాజిక న్యాయం పాటించింది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనన్నారు.ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈనెల 13 జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దళితులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు ,సురేష్, అబ్బులు, శ్రీనివాస్, కృష్ణ, ప్రభాకర్ ,ఆనంద్ ,అర్జున్ రావు, కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సందీప్, దిలీప్, మహేష్ ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా



**కల్లూరు ,సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధి కొర్లగూడెం సొసైటీ చైర్మన్, కీసర వెంకటేశ్వరరెడ్డి,సొసైటీ ఉపాధ్యక్షులు, పామర్తి కృష్ణ, అదే గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ బై రెడ్డి నరసింహారెడ్డి, మాజీ గ్రామ పంచాయతీ వారు సభ్యులు అందరూ కలసి కీసర వెంకటేశ్వరరెడ్డి నివాస గృహం కల్లూరు లో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా చేసినట్లు ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు కు వారి రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు కీసర మీడియాతో అన్నారు. అందులో భాగంగా వారు మీడియాతో మాట్లాడుతూ, మా గ్రామాల అభివృద్ధి గురించి మా గ్రామ ప్రజలు బాగోగులు గురించి ఏ పార్టీ వారు అయితే మా గ్రామం గురించి, మా గ్రామ ప్రజలు గురించి అభివృద్ధి, మా ప్రజల శ్రేయస్సు గురించి మీకు అండగా మేము ఉన్నామని ముందుకు వస్తారో అట్టి వారి వెంట ఉండి వారికి మేము, మా గ్రామ ప్రజలు పూర్తి మద్దతు అందజేసి వారి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు మీడియా యెదుట తెలిపారు. అనంతరం మా గ్రామానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేసిన సేవలను వారు జ్ఞాపకం చేసుకొని సండ్ర కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.రాజీనామా చేసిన వారిలో కొర్లగూడెం సొసైటీ అధ్యక్షులు, కీసర వెంకటేశ్వరరెడ్డి, కొర్లగూడెం మాజీ గ్రామ సర్పంచ్, బై రెడ్డి నరసింహారెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు పామర్తి కృష్ణ (సిద్దు) మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గొల్లమందల రవికాంత్, కొచ్చర్ల వెంకటేశ్వర్లు,కార్యకర్తలు గొల్లమందల పెద్ద రవి కాంత్, ఉబ్బన రవీంద్ర బాబు, మారుతీ రామకృష్ణ, నల్లగట్ల భాస్కరరావు వారి అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై సింగరేణిలో ప్రచారం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరుస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సింగరేణిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారు అన్నదమ్ముల కలిసి ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ రామారావు , సీనియర్ నాయకులు చెన్నకేశవరావు ,ఐ.ఎన్.టి.యూ.సి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , నాయకులు రషీద్ , చింతల నాగేశ్వరరావు , రాజారాం , రవిబాబు , ఏవీ రావు , రమేష్ , చాంద్ , మెట్ల శీను ,



చిట్టి రాజు కొమరయ్య , కుమార్ స్వామి , చింతల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బి.జే.పి ఎం.పి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కాంక్షిస్తూ ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినోద రావు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశ రక్షణ విషయంలో ప్రజలందరూ కూడా నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉన్నారన్నారు .కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం రావటం కోసం అమలు కాని హామీలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మోసం చేసి అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చాక 100 రోజులు దాటిన అనేక హామీలు అమలు చేయకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని,కరెంటు కోతలు, సాగునీరు, తాగునీరు ఇబ్బందులు, ఐదు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. సుస్థిరమైన ప్రభుత్వం ఉండాలన్న బలమైన నాయకత్వం ఉండాలన్న బలమైన నిర్ణయాలు తీసుకోవాలన్న అది మోడీ కే బిజెపి కే సాధ్యం అని స్పష్టం చేశారు .వందల సంవత్సరాల దేశ ప్రజల కలయిన రామ మందిరం నిర్మాణం బిజెపి ద్వారానే సజావుగా జరగటం, 370 ఆర్టికల్ రద్దు చేయడం జమ్మూ కాశ్మీర్ ను పూర్తిగా భారత్ లో విలీనం చేయటం. అదేవిధంగా ముస్లిం మహిళలకు మేలు చేసే విధంగా త్రిబుల్ తలాఖ్ ను రద్దు చేయడం మోడీ గ10 సంవత్సరాల పాలనలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేకుండా నీతివంతమైన పాలన అందించడం దేశానికి గర్వ కారణమన్నారు.దేశ ప్రజలందరూ కూడా మోడీకి బిజెపికి మద్దతు పలికి మూడోసారి 400 సీట్లు అందించడం ఖాయం అన్నారు. ఖమ్మం నుంచి కూడా వినోద రావు ని గెలిపించుకొని పార్లమెంటులో మోడీ కి మద్దతుగా ఉంటూ ఖమ్మం పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేసే విధంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మోత్కూరు నారాయణరావు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు దేవకి వాసుదేవరావు, జల్లా లక్ష్మీనారాయణ , నేరెళ్ల శ్రీనివాస్, విద్యాసాగర్, దొంగల సత్యనారాయణ , జెల్లా వెంకటేశ్వర్లు అల్లిక అంజయ్య , మంద సరస్వతి , కమటం శ్రీనివాస్, పిల్లలమర్రివెంకట్ , ధర్నా శంకర్ , బోయినపల్లి చంద్రశేఖర్ , కూరపాటి వెంకటప్పయ్య , శ్యామ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# చట్టాలను సవరణ చేసే బిజెపిని ఓడించండి.. కొడెబోయిన నాగేశ్వరరావు

### ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించండి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే10)చట్టల సవరణ చేసే బిజెపి నీ ఓడించండి ఉపాధి పని వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయి నాగేశ్వరరావు ప్రచారం.సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పెద్ద చెరువు వద్ద శుక్రవారం ఉపాధి కూలిలతో కొండ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2004 పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపిన సిపిఎం ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం పోడు భూముల అటవీ హక్కు చట్టం సమాచార హక్కు చట్టం లాంటివి సాధించగా గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి చట్టాలను సవరణ చేస్తూ ఉపాధిని కొల్లగొడుతుందని రాజ్యాంగాన్ని రద్దు పరుస్తాం అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని సిపిఎం వామపక్షాలు బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డిని గెలిపించుటకు ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఉపాధి కూలీలకు 200 పని దినాలు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలను సాధించుకోవాలని ఆయన కోరారు బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేసి యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకపోగా ఉన్న ఉపాధిని కొల్లగొడుతుందని మనసుల మధ్య మతాలసిచ్చు పెట్టి మందిరం పేరుతో మాయమాటల్ల మభ్యపెడుతుందని మరలా బిజెపి అధికారంలోకి వస్తే దేశ రక్షణకే నష్టం జరుగుతుందని అందుకు ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావటకు ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డి గారిని తప్పక గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ సిపిఎం నాయకులు దాసరి మల్లయ్య తేజావత్ చందర్ పచ్చిపాల నరసయ్య దాసరి సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు రాచ బంటి నాగేశ్వరరావు బోడ బన్సీ ఇస్లావత్ శంకర్ బోడ రవి తదితరులు పాల్గొన్నారు.





## పేదలు, శ్రామికులు, కూలీల పక్షాన ఎర్ర జెండా
## రఘురాంరెడ్డిని గెలిపించాలని
## సిపిఎం పార్టీ విస్తృత ప్రచారం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఖమ్మంలోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు, కార్మిక వర్గానికి పెనుబల్లి మండలం సిపిఎం పార్టీ పిలుపునిచ్చారు. పెనుబల్లి మండలంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీల ప్రదేశంలో ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకోసం, పేద ప్రజలపక్షాన, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, కూలీల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందని అన్నారు. పెనుబల్లి మండలంలో భూపోరాటాలు కూలి పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం దని అన్నారు. ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కులచట్టం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కుచట్టం లాంటి ముఖ్యమైన చట్టాలు పోరాడి సాధించామని గుర్తు చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ ఆకలి నుండి ఆనందం వరకు ఆంక్షలు విదిస్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారనీ, ప్రశ్నించే వాళ్ళను జైల్లో పెడుతూ స్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. రామ మందిరాన్ని చూపించి ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని దుయ్యబట్టారు. ఖమ్మం అభ్యర్థి రఘురాం రెడ్డి గుర్తు చేతి గుర్తు పైన అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గూగులోతు రాజారావు, కండె సత్యం, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ గెలుపు లాంచనమే... మెజార్టీ పైనే ఫోకస్ - మట్టా

## ప్రచారంలో దూసుకుపోతున్న మట్టా దంపతులు
## అన్ని వర్గాల ప్రజలతో మమేకం
## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతూ ప్రచారం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు లాంచడమేనని మెజార్టీ పైనే తమ ఫోకస్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి రికార్డ్ మెజారిటే ధ్యేయంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి, మట్టా దయానందులు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెనుపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రామ సహాయం రఘురాం రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మండుటెండలలో సైతం లెక్క చేయక నియోజకవర్గం మొత్తం విస్తృత విస్తృతంగా పర్యటించి ప్రచారంలో ముందున్నారు. పెనుబల్లి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అన్ని వర్గాల ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని వివరిస్తూ 6 గ్యారంటీల అమలుపై అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఆరు గ్యారెంటీ లపై ప్రతిపక్షం అసత్య ఆరోపణలు చేస్తున్నాయని వారిని నమ్మవద్దని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నారు. శుక్రవారం డాక్టర్ మట్ట దయానంద్ మండలంలోని రామచంద్ర రావు బంజర్ గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గడచిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రవేశపెట్టిందని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్త కారాయిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దశ దిశ నిర్దేశించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలు, సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరిని మోగించే విధంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని మంత్రుల సహకారంతో అన్ని గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, అలుగోజు చిన్న స్వామి, కీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి నరసింహారావు, పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, మేకతొట్టి కాంతయ్య, కాకా వెంకటేశ్వర్లు, ఈడ కమలాకర్, కర్రి కమలాకర్, వంగ నిరంజన్ గౌడ్, కావిటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# జయంతి వీరప్పన్

**మొదటిపేజీ తరువాయి**

దందా చేస్తున్నాడు. ఈ వీరప్పన్ అటు ఆంధ్రా ఇటు తెలంగాణ రాష్ట్రాల్లోని సగం జిల్లాలను శాశించే స్థాయికి ఎదిగాడంటే నమ్మశక్యం కావటం లేదంటున్నారు ఆంధ్ర,తెలంగాణలోని ప్రజానీకం. ఈ మాఫియా డాన్ పేరు చెబితే అవినీతి అధికారులు జేబులు నవ్వుతుంటే,నిజాయితీగా విధులు నిర్వహించే అధికారుల రక్తం మాత్రం మరుగుతుంది. రేషన్ దందా వీరప్పన్ జయంతి కేంద్రంగా కోట్లు కొల్లగొడుతున్నాడని, అడ్డు వచ్చిన,చెప్పిన వారికి ముడుపులిచ్చి పని చేయించుకోవడంలో సిద్ధహస్తుడని, కాదని ఎవరైనా బెట్టు చేస్తే ఇక అంతే సంగతులని మనుషులని పెట్టి దాడులు చేయించటం లేదా తానే తిరిగి అక్రమ కేసులు బనాయించటం చేస్తుంటాడని సమాచారం. వ్యవస్థను చేతుల్లో పెట్టుకొని ఆడించడంలో సిద్ధహస్తుడని అధికారులే చెబుతుండడం గమనార్హం. ఉన్నత స్థాయి అధికారులు మొదలు, కిందిస్థాయి సిబ్బంది దాకా పరిచయాలు ఉన్న ఈ వీరప్పన్ మామూళ్లు ముట్టజెప్పి పనులు చేయించుకోవడం, కాదని బెట్టు చేస్తే చేయాల్సింది చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అంటుంటారు ఆయనను దగ్గరగా చూసిన వ్యాపారులు.

**ఏకచత్రాధిపత్యం**

రేషన్ దందాలో అటు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో గల మధిర,సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలలో ఏకచత్రాధిపత్యంగా రేషన్ దందాను దశాబ్దాలుగా చేస్తున్నాడని, చోటా,మోటా వ్యాపారులు, డీలర్ల దగ్గర ప్రతి గింజా తాను కొనాల్సిందేనని ,ఏ నెల , ఏ జిల్లాకు ఎంత బియ్యం అలాటయ్యిందో రాష్ట్రస్థాయి నుంచి ముందే తెలుస్తుందట ఈ వీరప్పన్ కి, అందులో మన వ్యాపారానికి ఎంత వస్తుందనే ఎస్టిమేషన్ కూడా ఆయన ముందే సిద్ధం చేసుకుంటారని తెలిసింది. రేషన్ డీలర్లతో నేరుగా ఒప్పందం చేసుకుంటారట. రేషన్ కోసం వచ్చే లబ్ధిదారులకు సదరు డీలర్లు కిలోకు రూ.15 ఇచ్చి కొనుగోలు చేసి, జయంతి వీరప్పన్ కు రూ.22కి అమ్ముకుంటారని ఆయా గ్రామాల ప్రజలు భహిరంగంగానే చెప్తుండటం విశేషం. మూడు నియోజకవర్గాల నుండి ప్రతి రోజూ మూడు లారీలు లేదా నాలుగు నుంచి ఐదు డీసీఎం వ్యాన్ల బియ్యం జయంతికి తరలిపోతుందంటే ఆయన దందా ఏ రేంజ్ లో ఉందే ఇట్టే అర్దం చేసుకోవచ్చని ప్రజలంటున్నారు. జయంతిలోని ఆయన అడ్డాలో ఎప్పుడు చూసినా లారీలు, డీసీఎం వ్యాన్లు, చిన్న, చిన్న ఆటోలు వచ్చి లోడింగ్.. అన్లోడింగ్ చేస్తూనే ఉంటాయని, ఇక్కడి నుంచి ఈ బియ్యం కాకినాడ పోర్టుకి తరలివెళ్తుందని సమాచారం. రోజూ చిన్న చిన్న వాహనాల్లో గల్లీలన్నీ తిరుగుతూ రేషన్ బియ్యం కొనుగోలు చేశాక.. రాత్రికి వాటన్నింటిని లారీలు, డీసీఎం వ్యాన్లలోకి ఎక్కిస్తారు. రాత్రికిరాత్రే అవి తెలంగాణ సరిహద్దులు దాటుకుని జయంతి వైపు ప్రయాణాన్ని ప్రారంభిస్తాయని,మద్యలో ఎవరు అడ్డుపడినా కాసులతో అడ్డు తొలగిస్తాడని లొంగని వారికి తనకున్న పరిచయాలతో పని కానిస్తాడని ,వాహనాలకు ముందు,వెనుకా ఎస్కార్ట్ లుగా తన తమ్ముళ్ళు ఉంటారని ,వాహనం ఆగితే సెకన్లలో ప్రత్యక్షమై పనులు చక్కబెడతారని పేరుంది.

**అందరిని మేనేజ్ చేయడం ఈయనకు అలవాటు.**

దందా నడుస్తున్న అన్ని ఏరియాలలో కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు ముడుపులు అందజేస్తాడని,నెల, నెల జీతమైన లేట్ అవుతుందేమో కానీ. ఈయనిచ్చే మామూళు మాత్రం టైమ్కు వస్తాయని, అందుకే రేషన్ బియ్యం కళ్ళ ముందు తరలిపోతున్నా సంబందిత శాఖాధికారులకు కనిపించదని బాహటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక రేషన్ దందాను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించే సివిల్ సప్లయ్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముడతాయని తెలుస్తున్నది. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడో, ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడో పట్టుకోక తప్పని సరి పరిస్థితి వస్తే తప్ప అధికారులు ఆ రేషన్ బియ్యం దోచుకుపోయే వాహనాలను పట్టుకోరని. ఏం చేసినా తప్పదనుకున్నప్పుడు డీసీఎంలు, లారీలు, బొలెరోలను వదిలేసి చిన్నచిన్న ఆటోలను పట్టుకుంటుంటారని. చిన్న వాహనాలపై కేసులు నమోదు చేసి భారీ వాహనాలకు లైన్ క్లియర్ చేస్తారనే అపవాదులు లేకపోలేదు. రేషన్ బియ్యం అక్రమంగా తరలించే వాహనం బయల్దేరగానే పోలీస్, టాస్క్ఫోర్స్ అధికారుల భయానికి రేషన్ బియ్యం తరలించే వాహనం ముందు ఒక ఎస్కార్ట్లా టూ వీలర్ వెళ్తుందని, ఎక్కడైనా అధికారులు ఉన్నారా. ఎవరైనా ఆపుతున్నారా.. అని చూసుకుంటు,అలాంటివి ఏమైనా ఉంటే వెంటనే వాహన డ్రైవర్కు సమాచారం ఇస్తారని, వాహనం వేరే రూట్ తీసుకుని వెళ్లడమో లేక అధికారులు అక్కడి నుంచి వెళ్లే వరకు ఎక్కడైనా సేఫ్ ప్లేస్లో ఆగి వెళ్లడమో జరుగుతుంటుందని గతంలో ఎస్కార్ట్ లుగా పని చేసిన వారు చెప్తున్నారు. జయంతి వాహనాలను ఇప్పటి వరకు పట్టుకున్నది టాస్క్ ఫోర్స్,పోలీస్ లు తప్ప పౌరసరపరాల శాఖాధికారులు పట్టుకున్న సంఘటనలు లేవంటున్నారు ప్రజలు ఇప్పటికైనా ఆంధ్రా డాన్ తెలంగాణలో సాగిస్తున్న దందాను అరికట్టి పేదలకు బియ్యం అందేలా చూడాలని కోరుకుంటున్నారు విద్యావంతులు.

# లోకసభ ఎన్నికల నేపద్యం లో మద్యం దుకాణాలు బంద్

**మొదటిపేజీ తరువాయి**

ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ రాత్రి 10 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్లు మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా రెండు రోజుల పాటు డ్రై డేగా ప్రకటించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని ఆయన కోరారు.

**200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు**

పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**శాంతిభద్రతలకు విఘాతం**

కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 8:00 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్ అన్నారు.

# రఘురాం రెడ్డి గెలుపుకోసం కూనంనేని విస్తృత ప్రచారం

**- హారతితో రఘురాం రెడ్డి, కూనంనేనీలకు ఘన స్వాగతంపలికిన మహిళలు**
**- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి**
**-ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుంచి సిపిఐ మద్దత్తుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంకిస్తూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. కొత్తగూడెం పట్టణంలోని కూలి లైన్, జి ఆర్ బస్తి, హనుమాన్ బస్తి, బూడిదగడ్డ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు, అభ్యర్థితో కలిసి ఇంటింటి ప్రచారంలో కూనంనేని పాల్గొన్నారు. ప్రచారంకోసం వచ్చిన రఘురాంరెడ్డికి, కూనంనేనికి బస్తీల్లోని మహిళలు హారతిపట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా బస్తి సెంటర్లలో జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని, మాత రాజకీయాలతో, కార్పొరేట్ విధానాలతో బిజెపి ప్రభుత్వం కలం వెళ్లదీసిందని, ఆచరణ సాధ్యంకానీ పథకాలతో, అవినీతితో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు ఉద్యోగులకు ఈ రెండు ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు. రామసహాయంను గెలిపించి చట్టసభకు పంపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులూ ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, ఎల్ గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు సత్యనారాయణ, నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర నాయకులు బందెల నర్సయ్య మృతి

**- ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని**
**-బందెలకు కన్నీటి వీడ్కోలు పలికిన సిపిఐ శ్రేణులు**





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య (64) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు హైద్రాబాదులోని ఓ ప్రైవేటీ ఆస్పత్రిలో మృతి చెందారు. మృతదేహాన్ని అయన స్వగృహం చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ ఏరియాకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు బందెల మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో పార్టీ విస్తరణకు యెనలేని కృషిచేశారని, సింగరేణి వర్కర్స్ యూనియన్ నాయకుడిగా, ప్రజా నాయకుడిగా,దళిత సంఘం నాయకుడిగా భాద్యతలు నిర్వహిస్తూ సేవకే అంకితమయ్యాడని అన్నారు. ప్రజా, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి సమస్యల పరిస్కారంకోసం తనవంతు కురి చేశాడని అన్నారు. నాలుగు దాశాబ్దాలపాటు ఉద్యమ సహచరుడిగా కొనసాగిన నర్సయ్య మృతి బాధాకరమన్నారు. అయన లేనిలోటు తీర్చలేనిదని, అమరుడి ఆశయాల సాధనకు కమ్యూనిస్ట్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నర్సయ్య మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు బందెలకు కన్నీటి వీడ్కోలు పలికారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, రంగయ్య, సలీం, నరాటి ప్రసాద్, పుల్లారెడ్డి, సారయ్య, బ్రహ్మం, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, గనిగళ్ల వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, పూర్ణచందర్ రావు, సాయిబాబు, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, గెద్దాడు నగేష్, భూక్యా దస్రు, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు పట్టణంలోని సిపిఐ పార్టీకి చెందిన సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సీనియర్ నాయకులు శంషుద్దీన్, టిఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు హరి హర క్షేత్రం పాలకమండలి చైర్మన్ లౌద్ కృష్ణ తోపాటు 70 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అందించిన అందించబోతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పనితీరు పట్ల ఆకర్షితులైన పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందదాయకం, అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని వందరోజుల పాలనలోనే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని ఆరు పథకాలలో ఐదు పథకాలను ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విశ్వసనీయత కు పెట్టింది పేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి సైదులు, పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిళ్లశ్రీనివాస్, బొల్ల సూర్యం, కోడి శ్రీరామ్మూర్తి, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, హీరో హొండా షోరూం అధినేత మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి 2 ఎద్దులు, ఒక ఆవు మృతి.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని బిక్కు తండా గ్రామంలో చెందిన రెండు ఎద్దులు భూక్య వీరన్న కు చెందిన ఒక ఆవు ధరావత్ పాపాలాలు పొలంలో మేతకు వెళ్లి తెగిపడిన విద్యుత్ వైర్ తగిలి కరెంటు షాక్ తో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. వరి పొలంలో విద్యుత్ వైర్లు కిందకు ఉండటంతో గత పది రోజుల క్రితం వరి కోత కోసేటప్పుడు వరి కోత యంత్రం తగిలి మంటలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. రైతు అనేకసార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడం వలన ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి- ఎస్ డిపిఓ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఆయన గ్రామస్తులకు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్ అమల ఉంటుందని, ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అండ కాంగ్రెస్ జెండా

**-పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు ఉపాధిహామీ కూలీలను కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను, నిరుపేదల సంక్షేమాన్ని మరిచి, రాష్ట్ర సంపదనంతా తన కుటుంబానికి వాడుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏ విధంగానైతే ఓటుతో బుద్ధి చెప్పారో, అదే తరహాలో నిత్యవసర సరుకుల రేట్లు పెంచి మత రాజకీయాలు చేస్తున్న బిజెపి పార్టీకి కూడా ఎంపీ ఎన్నికల్లో తమ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైడా రాజేంద్రప్రసాద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల శ్రీనివాసరావు, నలగొర్ల మల్లయ్య, మెట్టెల సైదుబాబు, బైరు సాంబయ్య, చెమట నాగేశ్వరావు, చెవుల శ్రీను, గోరింట్ల ధర్మ, మల్లారపు సర్వేశ్వరరావు, తంబళ్ల విజయరాజు , కాంగ్రెస్,సిపిఐ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాల్వంచ లో బీజేపీ పార్టీ విస్తృత ప్రచారం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని దమ్మపేట సెంటర్‌లో గల షాప్ లు హాస్పటల్, కూరగాయల కోట్లు,పండ్ల కోట్లులలో బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలో కూడ ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం పొనిశెట్టి మాట్లాడుతూ ప్రతి చోట బీజేపీ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, నరేంద్ర మోదీ గురించి ప్రస్తావించగానే ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తున్నదని ఈ సారి కచ్చితంగా బీజేపీ పార్టీని గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని వారు తెలిపారు. ఎవ్వరిని మందలించిన జై మోడీ అని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్నారు. దేశ ప్రజలు మూడోవ సారి మోదీని ప్రధాని చెయ్యడానికి ప్రజలు



సిద్ధమయ్యారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు మోడీ అని ప్రజలు భావిస్తున్నారన్నారు. నరేంద్ర మోదీ సైన్యంలోకి మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని పంపించాలంటే వినోద్ రావు కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్ నాయక్, నందిగం వెంకటరమణ, విజయ్, నరేందర్, రాంబాబు, కమురుద్దీన్, రాధ, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ను గెలిపించాలని మిత్రపక్షాల విస్తృత ప్రచారం.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ,కాంగ్రెస్ కార్యకర్తలతో శుక్రవారం స్థానిక 22వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పలు వార్డులలో మంచి స్పందన కనిపిస్తుందని, 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.ఏ నబి,ఆలేటి కిరణ్ కుమార్, మన్నె మోహన్ రావు,ఆలేటి చిన్ని, ఐలయ్య, కాంతం కాంతమ్మ,పోట్ల శ్రీను, మని రాజు, శంకర్,గణేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ విజయాన్ని కాంక్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–ఈ నెల 13 తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాత పాల్వంచ లో ఎన్నికల ప్రచారంలో చేసిన డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృత ప్రచారం గావించారు. అదేవిధంగా పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్, బిసిఎం రోడ్, అంబేద్కర్ సెంటర్ లలో డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాద్దుకిరువైపులా ఉన్నా చిరు వ్యాపారులను, కిరాణా షాపువారిని, బార్బర్ షాపువారిని, పండ్ల దుకాణదారులు కలిసి కొత్వాల ఓట్లు అభ్యర్థించారు. కొత్వాల ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పాత పాల్వంచ ప్రజలు కొత్వాల కు నీరాజనాలు పట్టారు. మహిళలు నుదుట బొట్టు పెట్టి మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా గెలుపు కోసం కూసన ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బాబు క్యాంప్ ఎంపీటీసీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో బాబు క్యాంప్ పంచాయితీ పరిధిలో 199,200 బూత్‌లలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించటం జరిగినది. నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేయాలని, బ్యాలెట్ నమూనాని చూపించి బ్యాలెట్ లో 1 వ నెంబరు కారు గుర్తు పై అమూల్యమైన ఓటు వేయవలసినిదిగా ఓటర్లను అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రములో ఎల్లండి సదా మోహన్,ఎలుక చందర్,టి శివ, రవి, నవీన్,దీపక్, ఫణి, యోగానందం, పి లలిత, జుబేదా, రుబీనా,మున్నీ, కలావతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –ఖమ్మం పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న గ్రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం రవి కంపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆరు గ్యారెంటీ ల గురించి ప్రచారం చేస్తూ ఓట్ల అభ్యర్థిస్తున్నారు. చేతి గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బోగినబోయిన కోటేశ్వరరావు, కుక్కల ముత్యాలరావు, సతీష్, గోవిందరావు, సైదులు, కుక్కల రాములు, పోతురాజు శ్రీను, భుక్య రమేష్, కిషన్, తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలిపించాలి



–సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – ఇండియా కూటమి అభ్యర్థులను కార్మిక వర్గం అంతా ఓట్లేసి గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జే రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో కార్మిక పని ప్రాంతాల్లో విస్తృతంగా జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాటం చేస్తుందన్నారు. కార్మిక కర్షక పోరాటాలకు మద్దతిచ్చి హక్కులను కాపాడే వారిని గెలిపించేలా కార్మికుల కృషి చేయాలన్నారు. ప్రతి ఓటును వృధా కాకుండా ఇండియాకూటమి బలపర్చిన ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపి నీ ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, ఎమ్ ఎన్ రావు, రమ, రాజారాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకుందాం

– సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్రంలో ఉన్న మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం చంద్రగొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాసాని ఐలయ్య మాట్లాడుతూ ఇండియా కూటమిని ప్రజలందరూ గెలిపించాలన్నారు. ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి, చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే బిజెపి దాని మిత్ర ప్రక్షాలను ఓడించాలన్నారు. ఎమర్జెన్సీ మించిన నియంతృత్వ పోకడలు పోతున్న బిజెపి కి ఈసారి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ పదేళ్ల మోదీ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నియోజకవర్గ ఇన్చార్జి కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బందెల పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డి.

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ రాష్ట్రా నాయకులు రుద్రంపూర్ వాస్తవ్యులు బందెల నర్సయ్య శుక్రవారం అనారోగ్యం తో మృతి చెందడం జరిగినది. విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి రుద్రంపూర్ లోని వారి గృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం జరిగినది. అదేవిదంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చడం జరిగినది. వారి వెంట కాంగ్రెస్, ఐఎన్ టీ యుసి నాయకులు, కోనేరు చిన్ని, శంకర్ నాయక్, ఐఎన్ టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, కాల్వ నాగభూషణం, మాజీ ఎంపిపి సలిగంటి శ్రీనివాస్, జి.వీరాస్వామి, రాజేశ్వరరావు , గోపి కుమార్, సకినాల సమ్మయ్య, మోహన్ రెడ్డి, కుమార్, సంజీవ్, అనుకు రాజ్, రమేష్, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com

శనివారం 11, మే 2024

# ఆర్ఆర్ఆర్ గెలుపుకై రజాక్ ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ ఏరియాలో ప్రచారం





**-పాల్గొన్న కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, జి.ఎం ఆఫీస్ లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపుకై శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మిత్రపక్షాలు బలపరుస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో ఉద్యోగుల పని స్థలాలకు వెళ్లి ఉద్యోగులతో మిషనరీ, పంపులు, ఎలక్ట్రికల్ మోటర్కు సంబంధించిన వివరాలు ఉద్యోగులతో వివరంగా మాట్లాడడం జరిగింది. అలాగే అప్రెంటిసులతో మాట్లాడుతూ రాబోయే రోజులలో అందరికీ ఉద్యోగాలు వచ్చేటట్లు చేస్తామని కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేయాలని అందర్నీ కోరడం జరిగింది. ఎస్.అండ్.పి.సి,ఆర్.సి.హెచ్.పి, జీ.కే ఓసి స్టోర్స్‌లో ఐఎన్టియుసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఉద్యోగులను కలుసుకొని కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి కు భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ప్రతి ఒక్క ఉద్యోగి ని కలుసుకొని ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, డా: శంకర్ నాయక్, కోనేరు సత్యనారాయణ( చిన్ని), కాలువ నాగభూషణం, గుత్తుల సత్యనారాయణ,బుట్టిక రాజేశ్వరరావు, టీజేఎస్ నాయకులు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె. గౌస్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, మోహన్ రెడ్డి, శనగరపు కుమార్, నటరాజ్, సిహెచ్ సాగర్, కోటేశ్వరరావు, నాయకులు కత్తెర్ల రాములు, కార్యదర్శి మధు కృష్ణ, సాంబమూర్తి, ఐఎన్టియుసి నాయకులు మేంగని అశోక్, ఐమంత్స్, పోశం శ్రీనివాస్, లక్ష్మణరావు, రమేష్ బాబు, హనూక్ రాజ్, త్రిపాటి, సుద్దాల నర్సింగం, వెంకటస్వామి, నాగుల శంకర్, నాగేశ్వరరావు, కృష్ణారావు, గొగ్గల శ్రీనివాసరావు, రాజ్ మహమ్మద్, క్రాంతి కుమార్, నరేష్, లాల్ అహ్మద్, సెంట్రల్ కమిటీ మెంబెర్స్, బ్రాంచ్ కమిటీ మెంబెర్స్, పిట్ కమిటీ, ట్రెస్రరర్, సేఫ్టీ కమిటీ మెంబెర్స్, మైన్స్ కమిటీ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు డిఎల్ఆర్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మోకాళ్ళ మురళీకృష్ణ కు ఐఎఫ్టియు మద్దతు

**-బిజెపి దాని మిత్రపక్షాల నుండి దేశాన్ని కాపాడుకుందాం.**

**-ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ.**





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- హిందూ,మైనార్టీ,ముస్లిం అనే తేడా లేకుండా అందరిని నిలువునా దోచుకొని కార్పొరేట్ల కడుపు నింపుతున్న నరేంద్రమోడీ నుండి బిజెపి దాని మిత్ర పక్షాల నుండి దేశాన్ని కాపాడుకుందామని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ అన్నారు. శుక్రవారం పలు పెంకు ఫ్యాక్టరీలోని కార్మికులతో జరిగిన సమావేశాలలో అనురాధ మాట్లాడారు. విప్లవ పార్టీలకు చెందిన మోకాళ్ళ మురళీకృష్ణకు ఐఎఫ్టియు మద్దతు ఇస్తుందని ఆమె తెలిపారు. దేశ ప్రజలు 140 కోట్ల మంది ప్రజల కడుపులు కొట్టి కార్పొరేట్ సంస్థల కడుపుల నింపటానికి ముస్లిం,క్రిస్టియన్,మైనారిటీ అనే విద్వేషాలను రెచ్చగొడుగు తున్నారని ఆమె అన్నారు. కార్పొరేట్లను బిజెపి, మోడీ పెంచి పోషిస్తున్నారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచడం, దేశ ప్రజల సంపదతో ఏర్పాటు చేసిన పరిశ్రమలను,సంస్థలను వనరులను,ఖనిజ సంపదలను అంబానీ,అదాని లాంటి గుజరాత్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆమె వివరించారు.పీడిత ప్రజల కోసం పనిచేస్తున్న మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ కు మద్దతు ఇవ్వాలని ప్రజలు అత్యధిక భారీ సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు. దేశానికి బిజెపి దాని మిత్రపక్షాలు అత్యంత ప్రమాదకరంగా మారిన దశలో ఎన్నికలలో ప్రజలు బిజెపి దాని మద్దతు దారులను ఓడించాలని అనురాధ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షులు జే.సీతా రామయ్య అధ్యక్షత వహించగా ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, టైల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఏపూరి వీరభద్రం, జిల్లా కార్యదర్శి కే.సారంగ పాణి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బజారి, నాగేశ్వరరావు, రమేష్,లక్ష్మయ్య, రాంబాబు,కంబాల లింగయ్య, వైబాగుల శ్రీనివాసు, పాష, సంక్రు, సాంబ,శ్రీనివాసు, ఆదినారాయణ, సింహాచలం, శ్రీరాములు, స్వరూప, రవీందర్, సత్యావతి, శంకర్, రామారావు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్న బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ ఓటర్లను కోరారు. శుక్రవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి, సత్యనారాయణపురం, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే చాలా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసిందన్నారు. ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రజాక్, బాలు, ప్రసాద్, అక్బర్, బానోతు ధర్మ, తదితరులు పాల్గొన్నారు.




# సర్వే నెంబరు 117 లో ఆక్రమణలు తొలగించాలి




చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో సర్వే నెంబరు 117 లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి అవుతుందని దేవాలయాలకు కేటాయించిన భూములను కూడా కొందరు అత్యాశపరులు కబ్జా చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా.చరణ్ అన్నారు.చర్ల మండలంలో జరుగుతున్న భూకబ్జాలపై శుక్రవారం కొండా చరణ్ మాట్లాడుతూ సర్వే నెంబరు 117 లో కన్యకా పరమేశ్వరి ఆలయానికి కేటాయించిన భూమి కబ్జాకు గురైందని, కబ్జాదారులకు రెవిన్యూ అధికారులే సహకరిస్తున్నారని ఆరోపించారు. 30 సంవత్సరాలకు పైగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని కన్యకా పరమేశ్వరి ఆలయానికి కేటాయించారని ఇప్పుడు కబ్జాదారులు ఆలయం ఉన్న కొద్ది స్థలాన్ని మాత్రమే వదిలేసి మిగతా భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. తక్షణమే ఆ భూమిలో ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూమి అనే బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమ నాయకుడు ఖాజా తిరిగి బీఆర్ఎస్ పార్టీలోచేరిక.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఉద్యమ నాయకుడు ఇల్లందుకు చెందిన ఎస్కే ఖాజా బిఆర్ఎస్ పార్టీ నుండి కొంతకాలం క్రితం ఇతర పార్టీల్లోకి వెళ్లి ఇమడ లేక తిరిగి కెసిఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి కవిత, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఖమ్మం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరిగి మాతృ సంస్థ అయిన బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



# న్యాయం జరగలే..!





కాయ లోడ్ చేస్తున్న వాహనాలు



బాధితుడు రామకృష్ణ



-పెంచింది ఒకరు - తెంచింది మరొకరు

-భార్యాభర్తల పేచీ - నష్టపోతున్న గుత్తేదారు

-నష్టపరిహారం ఇప్పించాలంటూ పోలీసులకు పిర్యాదు

-పదహారు రోజులు గడిచిన పోలీస్ చర్యలు శున్యం

-బాధితునికి న్యాయం జరగలేదంటూ గగ్గోలు

**లక్ష్మీదేవిపల్లి , సూర్య (మేజర్ న్యూస్ )**-సవంత్సరమంతా నీరుపోసి మందులు కొట్టి తోటకు కూలీలను పెట్టి కాపుకాసేవరకు రక్షణగా ఉంటూ కాయ చేతికొచ్చేసరికి కోయవద్దంటూ గుత్తేదారును బెదిరిస్తున్న సంఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని సాటివారిగూడెం పంచాయితీలో చోటుచేసుకుంది ..వివరాలు ఇలా ఉన్నాయి .పట్టణ పరిధిలోని కూలీలైన్ నివాసముంటున్న కుదుర్ల రామకృష్ణ సాటివారిగూడెం పంచాయతీలోని కిసాన్ నగర్ లో 81 /1 సర్వేనెంబర్లోని రెండున్నర ఎకరాల మామిడి తోటను రైతు ఓదెల రాజేశ్వరావు వద్ద లీజుకి తీసుకున్నాడు .గత ఐదు సవంత్సరాలుగా ప్రతి సవంత్సరం మామిడి కోత అయ్యాక సవంత్సరానికి 50000 రూపాయిలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు .ఇది గత సవంత్సరం వరకు బాగానే కొనసాగింది .ఈ ఏడాది ఏప్రిల్ నెల 23 వ తేదీ కూలీలను మాట్లాడి కాయ కోసి బొలెరో వాహనంలో లోడ్ చేసాక తోట యజమాని భార్య చెప్పా పెట్టకుండా లక్ష రూపాయల మామిడికాయలున్న వాహనాన్ని తీసుకెళ్లినట్లు బాధితుడు పేర్కొంటున్నాడు.లీజుకి ఇచ్చిన రైతుకి విషయం తెలుపగా తమ ఇద్దరిమధ్య కుటుంబ కలహాలు నడుస్తున్నాయని చెప్పారన్నారు .సవంత్సరమంతా సాగుచేసుకుని పంట చేతికొచ్చేసరికి భార్యాభర్తల పేచీ తనను నష్టపరిచేలా ఉందని స్థానిక లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్లో గత నెల 24 వ తేదీన పిర్యాదు చేసి తన గోడును చెప్పుకున్నాడు బాధితుడు.కిరాయి మాట్లాడి లక్ష రూపాయల మామిడికాయ లోడ్ చేసాక బొలెరో వాహనం తీసుకెళ్లిపోయాడని డ్రైవర్ పై తగిన చర్యలు తీసుకోని తనకు నష్టం జరగకుండా న్యాయం చేయాలనీ కోరారు. పోలీసువారు న్యాయం చేస్తారుకదా అని నమ్ముకుని మామిడికాయ కోయకుండా ఉంటె గురువారం సాయంత్రం మూడు వాహనాలలో సుమారు మూడు లక్షల రూపాయల మామిడి కాయను కోసుకుని వెళ్లారని తన ఆవేదనను తెలిపాడు .తోట యజమాని కుటుంబ కలహాలకు తనకు సంబంధం ఏమిటని ,మొదటనే లీజుకు ఇవ్వకపోతే వేరే తోటను మాట్లాడుకునేవాడినని ,సాగుచేసేటపుడు ఏమి మాట్లాడకుండా పంట చేతికొచ్చాకా తనను బెదిరిస్తున్నారని ,ఇరువురు భార్యాభర్తలను పిలిపించి తనకు న్యాయం చేయాలనీ పోలీసులను వేడుకుంటున్నాడు .గత ఏప్రిల్ నెల సదరు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తూ ఈ ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు..! లక్షరూపాయల సరుకును పట్టుకుని పారిపోయిన బొలెరో వాహనాన్ని పోలీసులు రికవరీ చేశారా..! పిర్యాదు చేసి పదహారు రోజులు గడిచిన బాధితునికి ఎందుకు న్యాయం చేయలేకపోయారని విషయం ప్రస్నార్ధకంగా మారింది . బాధితునికి .బెదిరిస్తున్నారని ,నష్టపోతున్నాని పోలీసులకు చెప్పిన పట్టించుకోకపోతే తన గోడును ఎవరు పట్టించుకుంటారని మనోవేదనను చెందాడు .ఇప్పటికైనా ఈ ఫిర్యాదుపై ఉన్నతాధికారులు వాస్తవ విషయాలను తెలుసుకుని తనకు న్యాయం చేయాలనీ కోరుకుంటున్నాడు .



## ఎంపి ఎన్నికల నిర్వహణపై సిబ్బందితో సమీక్ష సమావేశం



అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-ఈనెల 13వ తేదీన జరగబోవు ఎన్నికల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలోని సెక్టర్ అధికారులతో మండల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ ఎన్నికల అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల సమయం ఉదయం 7.00 నుండి సాయంత్రం 4.00 వరకు అని, ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని, 11వ తేదీ సాయంత్రం 4.00గం ల నుండి ప్రచార పర్మిషన్ లు ఉండవని, మద్యం దుకాణాలు మూసివేయాలని అన్నారు. అదేవిదంగా ఓటర్లను ప్రలోబాలకు గురి చేసే వారిపై నిఘా ఉంచాలని, అదేవిధంగా డబ్బు, మద్యం పంపిణి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు జరిగిన తరువాత పోల్డ్ ఇవిఎం లను ఖమ్మం లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ కాలేజీ వద్దకు తీసుకుని రావాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్టర్ అధికారులు, ఎంపీడీఓలు, తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు తిరుమలకుంట వాసుల రాజీనామా

అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-మండల పరిధిలోని తిరుమలకుంటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ కు రాజీనామా ప్రకటించారు. ఈ మేరకు మండలంలోని తిరుమలకుంటలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సున్నం సరస్వతి, మాజీ సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ జుజ్జూరు రాంబాబు, బీఅర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు బొల్లుకొండ చెన్నారావులు రాజీనామాలేఖను జిల్లా అద్యక్షునికి పంపారు. తాము పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని మా రాజీనామాను అంగీకరించాలని పేర్కొన్నారు.



# ఓటు హక్కు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉన్నది



**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఊకంటి గోపాలరావు**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6, 7, 11,12వ వార్డు లలో సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటేయాలని గోపాల్ రావు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రఘురాం రెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను పేద ప్రజలకు అందేలా పనిచేస్తుందని రాష్ట్రంలో సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి కనకరాజు, కొప్పారపు వీరబాబు, బాల శౌరి , తాండ్ర నాగబాబు, కౌన్సిలర్ తంగెల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, తమ్మ రాఘవి, నిరంజన్ రెడ్డి, దుర్గా రాసి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్).-కుటుంబ పాలన వీడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన వచ్చిందని ఆరు గ్యారెంటీలతో ప్రజల మనసులను దోచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టు విజయ గాంధీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోంబోయిన ముత్తయ్య, సాయినపల్లి ఎంపీటీసీ కాంగ్రెస్ మండల నాయకులు కల్తీ కృష్ణారావు, పిఎస్ఆర్ పివిఆర్ మండల కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, సమ్మయ్య, రాజేష్, అఫ్రోజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బందెల నర్సయ్య మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు

**-రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- బందెల నర్సయ్య మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఏఐటీయూసీ నేత బందెల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నయీమ్ ఖురేషి శుక్రవారం బందెల మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం శవ యాత్రలో పాల్గొని పాడే మోస్తూ నివాళు లర్పించారు.

# రానున్న 72 గంటలే కీలకం



**-ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్ కుమార్ గోపాల్**
**-నేటి తో ముగియనున్న ప్రచారం**
**-అభ్యర్థుల ఖర్చులు రికార్డు చేయాలి**
**-వాహనాల తనిఖీ సమయంలో వీడియో కవరేజ్ తప్పనిసరి**
**-అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకుడు**

చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)- లోక్ సభ ఎన్నికలు మరో రెండు రోజుల్లో జరగనున్నందున ఎన్నికల రోజున కలుపుకొని మొత్తం 72 గంటలు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిఘా మరింతగా పెంచాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్ కుమార్ గోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ ఎస్ టి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ లోని రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల రోజు కంటే 72 గంటల ముందు నుండి అనుసరించాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలు జారీ చేసినందున చెక్ పోస్టులలో విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది నిఘాను మరింత కట్టుదిట్టం చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి రికార్డులను పరిశీలించాలని సూచించారు. మూడు రోజులపాటు సర్వే బృందాల పనితీరు పకడ్బందీగా ఉండాలని లేదంటే ఎన్నికల నియమావళి ప్రకారం విధులు సక్రమంగా నిర్వర్తించని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెక్ పోస్ట్ ల దగ్గర ప్రతి వాహనాన్ని తనిఖీ చేసేటప్పుడు వీడియో కవరేజ్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. డబ్బు, మద్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రాజకీయ పార్టీలు బహుమతులు, డబ్బు పంపిణీ చేశారనే విషయంపై పోలీసులకు ఫిర్యాదులు అందితే తక్షణమే స్పందించి తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. అతిథి గృహాలు ధర్మశాలలు సామాజిక భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వాటిలోనే ఓటర్లను ప్రలోభ పెట్టే బహుమతులు దాచి ఉంచే అవకాశం ఉన్నదని అన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు 48 గంటలను నిశ్శబ్ద సమయంగా పరిగణలోకి తీసుకున్నందున ఎలాంటి ప్రచారాలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్, ఏ ఈ ఓ వేల్పుల శ్రీనివాస్, లైజనింగ్ ఆఫీసర్ పృథ్వీరాజ్, ఎస్ ఎస్ టి క్లైన్స్ కార్డ్ బృందం నాగేశ్వరరావు సర్వే టీం సభ్యుడు శ్రీనివాస్, చర్ల సిఐ రాజు వర్మ, ఎస్ఐలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నామా విజయాన్ని కాంక్షిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ఏరియాలోని మైన్స్‌లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావుని గెలిపించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా జీకే ఓపెన్ కాస్ట్ లో టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసాన వీరభద్రం పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. వీరి వెంట బూర్గుల రవికుమార్, జి ఎస్ శ్రీనివాస్, రాజేందర్ తదితర బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 11, మే 2024

# మదినిండా కాంగ్రెస్ జెండా..

**-కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ.. కదిలిన గిరిజన తండాలు**
**-గిరిజన గ్రామాలలో వార్ వన్ సైడ్**
**-కాంగ్రెస్ కి ఓటేస్తామని తీర్మానించుకున్న గిరిజనులు**





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పార్టీల పొత్తులో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని ని అత్యంత మెజార్టీతో గెలిపించుకున్న గిరిజన గ్రామాలవి. మారుమూల గిరిజన గ్రామాలలో నూరు శాతం గిరిజనులకు మదినిండా కాంగ్రెస్ జెండా చేత భూని జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రామసహాయం రఘురామరెడ్డిని గెలిపించుకునేందుకు పెద్ద ఎత్తున గిరిజనులు తీర్మానించుకున్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దృఢ సంకల్పంతో సుమారు రేగళ్ల పెద్దతండ పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల గిరిజనులు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని శపదం పూనుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి పల్లి మండలంలోని రేగళ్ల ఉమ్మడి పంచాయతీ పరిధిలో ఉన్న మూన్య తండా, సూర్య తండ, దుబ్బతండా, హరియాతాండ, ఉయ్యాల బాడవ పెద్దతండ, గ్రామాలకు చెందిన సుమారు 2000 మంది గిరిజనులు రామ సహాయం రఘురామరెడ్డిని గెలుపును కాంక్షిస్తూ గడపగడపకు ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నో తరాల నుంచి కాంగ్రెస్ కంచుకోటగా పిలవబడుతున్న ఆ గిరిజన గ్రామాలు కాంగ్రెస్ పార్టీ తరపున ఏ వ్యక్తి అయినా పోటీ చేస్తే ఆ వ్యక్తిని నూరు శాతం ఓట్లేసి గెలిపించుకునే బాధ్యత ఆ గిరిజన గ్రామాల ప్రజలు చేపట్టారు. ఓటుకు నోటు అనే నిదానానికి స్వస్తి చెప్పి నిస్వార్ధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు సుమారు 15 రోజుల నుంచి మండుటెండను సైతం తట్టుకోని జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్.. అనే నినాదాన్ని మారుమోగిస్తున్నారు. ప్రస్తుత బిజెపి బిఆర్ఎస్ పార్టీలను పక్కనపెట్టి ఏకైక కాంగ్రెస్ పార్టీ ప్రథమంగా ప్రచారాన్ని చేపట్టారు. ఎవరెన్ని ఇబ్బందులకు గురి చేసిన ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన కానీ వెనుతిరిగి పరిస్థితి లేదని ఆ గిరిజనుల ఏకైక లక్ష్యం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపే ధ్యేయంగా కష్టపడి పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అజ్మీర మోహన్ యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య కిషన్ అజ్మీర మంజి భూక్య లచ్చిరాం భట్టు బాలు, అజ్మీర దేవులు, రూప్లా బాల్సింగ్ బదియా, శ్రీనివాస చారి ,పాల్గొన్నారు.

## 111వ బూత్ లో టిఆర్ఎస్ విస్తృత ప్రచారం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు మండలం లలితాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఖాజా ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కరపత్రాలను పంచుతూ ఎంపీగా పోటీ చేస్తున్న కవితను గెలిపించాలని కోరుతున్నారు.

## నాసిరకం నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

**-ఆర్ సీఓ పర్యవేక్షణ లోపం కారణంగానే విద్యార్థులకు ఇబ్బందులు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలం మిట్టగూడెం గ్రామంలోని గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యలపై విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం పేర్కొన్నారు. ఓ పక్క డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు జరుగుతుంటే ముద్ద గట్టిన పౌష్టిక విలువలు లేని నాసిరకం తిండి తిని విద్యార్థులు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గిరిజన గురుకులాల అధికారులు కాంట్రాక్టర్ల నుండి పర్సంటేజీలు తీసుకొని విద్యార్థులకు ఏ నాణ్యత వస్తువులు సరఫరా చేస్తున్నారో కనీసం చూడటం లేదన్నారు. జీసిసి పంపిన బియ్యం బాగోలేవని ప్రిన్సిపాల్ ఆర్ సీఓ కు చెప్పినా కనీసం పట్టించుకోకపోవడం భాదాకరం అన్నారు. కాంట్రాక్టర్లు గురుకులాలకు కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్, నిత్యావసర వస్తువులు 3వ గ్రేడ్ క్వాలిటీ సరఫరా చేస్తున్నారనీ, రోజూ అవసరమైన కోడిగుడ్లు, అరటి పండ్లు,స్నాక్స్ సక్రమంగా సరఫరా చేయడం లేదని వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే ఘటనపై విచారణ జరిపి నాసిరకం నిత్యావసర వస్తువుల సరఫరా చేస్తున్న కాంట్రాక్ట్ లను రద్దు చేయాలని కోరారు. జీసీసీ విద్యార్థులకు పంపే బియ్యం సరిగా ఉన్నాయో లేవో సరిచూసుకొని పంపాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం

**-ఆర్ఆర్ఆర్ కు రికార్డ్ మెజారిటీ పక్కా**

**- గడ్డం రాజశేఖర్, గిరీష్ ముక్తివి**

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) - యూత్ కాంగ్రెస్ సభ్యులు ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో క్రియశీలకం కావాలని కొత్తగూడెం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, మాజీ ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు గిరీష్ ముక్తివి అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ యూత్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దోచుకో.. దాచుకో అనే సిద్ధాంతాన్ని అమలుజేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలారని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేసారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రచారం సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను సేకరిస్తున్నామని, ప్రాధాన్యత ఆధారంగా ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి దేశంలో రికార్డ్ స్థాయి మెజారిటీ వచ్చేలా యూత్ కాంగ్రెస్ సభ్యులు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ కంది శివ, యువ నాయకుడు వేముల సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ఆగని మెడికల్ బోర్డు దందా

**- విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి**

**- కోటా శివశంకర్ డిమాండ్ ...**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణిలో జరుగుతున్నా మెడికల్ బోర్డు దందాలు ఆపాలని, దందాలు చేసేవారిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు అనేక అనారోగ్య సమస్యలతో తల్లడిల్లుతూ ఉద్యోగాలు చేయలేక మెడికల్ ఇన్వాల్యుయేషన్ కోసం సంబంధిత డిపార్ట్మెంట్ దగ్గర లెటర్లు పెట్టుకున్న దగ్గరి నుంచి బాయిల మీద హాస్పిటల్లో లంచాల పర్వం కొనసుతుందన్నారు. సింగరేణి వ్యవస్థ మొత్తం నాశనమైందని మెడికల్ బోర్డు ఒక పెద్ద మాఫియా ముఠా లాగా తయారైందని దీనిని వెంటనే అరికట్టి కార్మికులను కాపాడాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏసీబీ అధికారులను రంగంలోకి దింపిన ఎటువంటి ఫలితం లేకుండా ఇంకా మెడికల్ బోర్డు మాఫియా విచ్చలవిడిగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ముందుగానే మైన్స్ మీద అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఏరవేసి పట్టుకొని మాయ మాటలు చెప్పి ఫ్రీగా కావాల్సిన మెడికల్ బోర్డు లక్షల రూపాయలు వసూలు చేసే ఒక ముఠా తయారయ్యి బోర్డు అయిపోయిన తర్వాత లక్షలలో కార్మికుల దగ్గర డబ్బులు తీసుకుంటున్నారని దీనిని వెంటనే ఆపాలని కోటా శివశంకర్ విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి మెయిన్ హాస్పటల్ సీఎంఓ మొండి వైఖరి నశించాలి

**-జాతీయ కార్మిక సంఘాల నాయకులు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)- సింగరేణి ఎస్ అండ్ పిసి కార్పొరేట్ డిపార్టుమెంట్ లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న భూక్యా శ్రీనివాస్ భార్య లీలావతి ని గుండె ప్రాబ్లం ఉంది అని మెయిన్ హాస్పటల్లో గురువారం రాత్రి జాయిన్ చేయడం జరిగినది. పెషేంట్ పరిస్థితి చాలా సీరియస్ గా ఉన్నదని హైదరాబాద్కి ఉదయం రిఫర్ చేయడం జరిగింది.పేషెంట్ పరిస్థితి బాగాలేదని ఏసీ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సిఎంఓని కోరారు.నాన్ ఏసీ నే ఇస్తాను లేదా మీరు సొంతంగా తీసుకొని వెళ్లండి అని సీఎంఓ అన్నారు. అట్లా ఎట్లా తీసుకొని వెళ్తాం అంటే రెండు రోజుల వరకు అబ్జర్వేషన్లో ఉంచి పంపిస్తా అని డాక్టర్ అపర్ణ నిర్లక్ష్యంగా సంధానం చెప్పడం జరిగింది. దింతో సెక్యూరిటీ గార్డ్ భూక్య శ్రీనివాస్ విషయాన్ని బిఎంఎస్ నాయకులు పి.మాధవ నాయక్ తెలిపారు.ఇది ఖచ్చితంగా కక్ష సాధిపంపు చర్యగా పరిగణిస్తున్నామని మాధవ నాయక్ డాక్టర్.సుజాత మేడం కి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. ఈ వివక్ష మీద పోరాటంకి దిగిన బిఎంఎస్ నాయకులు పి.మాధవ నాయక్, జీవి. కృష్ణా రెడ్డి, జి.వెంకట రెడ్డి , ఏఐటియూసి నాయకులు వంగా వెంకట్, ఎస్ వి.రమణ మూర్తి, ఐఎన్ టియూసి నాయకులు పీతంబరం, ఎం.ప్రభాకార రావు తో కలిసి మెయిన్ హాస్పటల్ క్యాజువ్వాలిటీ ముందు బిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నాకి కూర్చోవడం జరిగినది. పేషెంట్ ను వెంటనే ఏసీ అంబులెన్స్ ఇచ్చి హైదరాబాదు కేర్ బంజారా హాస్పిటల్ కు పంపించడం జరిగింది. సిఎంఓ సుజాత వచ్చి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.



# ఎంపి ఎన్నికల నిర్వహణపై సిబ్బందితో సమీక్ష సమావేశం





అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)–ఈనెల 13వ తేదీన జరగబోవు ఎన్నికల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలోని సెక్టర్ అధికారులతో మండల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ ఎన్నికల అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల సమయం ఉదయం 7.00 నుండి సాయంత్రం 4.00 వరకు అని, ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని, 11వ తేదీ సాయంత్రం 4.00గం ల నుండి ప్రచార పర్మిషన్ లు ఉండవని, మద్యం దుకాణాలు మూసివేయాలని అన్నారు. అదేవిదంగా ఓటర్లను ప్రలోబాలకు గురి చేసే వారిపై నిఘా ఉంచాలని, అదేవిధంగా డబ్బు, మద్యం పంపిణి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు జరిగిన తరువాత పోల్డ్ ఇవిఎం లను ఖమ్మం లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ కాలేజీ వద్దకు తీసుకుని రావాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్టర్ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నామా గెలుపు కాంక్షిస్తూ బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)–ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రచారం జరిపారు. మండలంలోని బచ్చువారిగూడెం, జెట్టివారిగూడెం, నందిపాడు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలుసుకున్న వారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 1వ నెంబర్ గల ఎంపి అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, అధికార ప్రతినిధి ప్రకాషరావు, రవి, కాసాని చంద్రమోహన, అంకత మల్లిఖార్జునరావు, భూక్యా ప్రసాదు, మందపాటి మోహనరెడ్డి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సమయస్ఫూర్తి

**–వ్యక్తిని కాపాడి వైద్యశాలకు తరలించిన వైనం**





**–కానిస్టేబుల్‌ను అభినందించిన పలువురు**



అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)–శరీరానికి నిప్పు అంటించుకుని కాలిపోతున్న వ్యక్తిని స్థానిక కానిస్టేబుల్ సమయోచితంగా వ్యవహరించి కాపాడిన సంఘటన శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో చోటుచేసుకుంది. మేజర్ పంచాయతీ పరిధిలోని నందమూరి కాలనీ వద్ద భార్య భర్తలు మధ్య జరుగుతున్న ఘర్షణ నేపద్యంలో భార్యపై కోపంతో క్షణికావేశంలో భర్త ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించాడు. ఈ క్రమంలో గమనించిన కానిస్టేబుల్ మనోజ్ సమయోచితంగా ఆలోచించి కాలుతున్న వ్యక్తిపై ఇసుక పోసి మంటలను అదుపుచేశాడు. హుటాహుటీన అతన్ని అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు పంపించి ప్రాణాలు కాపాడారు. తన వృత్తి ధర్మాన్ని నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌ను పట్టణ వాసులు పలువురు అభినందించారు.

# కర్మాగారాలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచిన మోడీని ఓడిద్దామ.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచలోని బహుజన ఐక్యవేదిక కార్యాలయంలో టిజెఎస్ భద్రాద్రికొత్తగూడెం,జిల్లా,అధ్యక్షుడు బరగడి దేవదానం, ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిజెఎస్ రాష్ట్రనాయకులు మల్లెల రామనాథం,నిమ్మల రాంబాబు మాట్లాడుతూ బీజేపీ ,మోడీ 10 సం.ల పాలనలో కర్మాగారాలను ప్రైవేటు కు అమ్మట వలన దేశం ఆర్ధికంగా వెనుకబడి పోయి రూపాయి విలువ పడిపోయి యువతకు ఉద్యోగాలు రాక నిరుధ్యోగం పెరిగిందని విమర్శించారు. మోడీ పాలనలో మహిళలను నగ్నంగా ఊరేగించి చంపటం, పేదలకు సంపదను, విద్యా, వైద్యాలను అందకుండా చేసి బానిసలను చేయటం,ఆర్ధిక నేరాలు చేసిన వారినీ,గూండా లను, కేంద్రంలో మంత్రులను చేయటం, మతాలను రెచ్చగొట్టి జనాలను చంపి భయబ్రాంతు లను కల్పించటానికి కారణ మైన బీజేపీ కి బిసి ,ఎస్ సి,ఎస్ టి ,మైనారిటీల ఓట్లను అడిగే హక్కులేదన్నారు భారతప్రజల హక్కులను కాపాడే కాంగ్రెసు పార్టీకే ఓటును వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో శ్రీపాద సత్యనారాయణ,ఎస్ కే .నబీ, నిమ్మల రాంబాబు,మంజూర్ ఆలీఖాన్,మూర్తుజా,యస్.ఏ రెహమాన్,ఖాజామియ, శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 30వరకు కార్పోరేట్ కళాశాల ప్రవేశం గడువు

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ద్వారా నిర్వహించబడు కార్పొరేట్ కళాశాల ప్రవేశం కొరకు 2024 మార్చి లో 10 వ తరగతి పరీక్షల్లో జె.పి.ఏ 7.0 , పై గ్రేడులు సాధించిన యస్.సి,ఎస్.టి,బి.సి,ఇ.బి.సి,మైనారిటీ మరియు డిజేబుల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనుటకు మే15వ తేదీ నుండి 30 వరకు అవకాశం కల్పించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి. అనసూర్య తెలిపారు. కావున అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కే.జి.బి.వి. పాఠశాలలు, నవోదయ మరియు కేంద్రీయ విద్యాలయాలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులు అని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్ధినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్లుఅప్లోడ్ చేసుకోవాలని,టెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము లో ఉత్తీర్ణులైన విద్యార్థులు, సి.బి.ఎస్.ఇ ప్రభుత్వ పాఠశాలల్లో అనగా కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయములలో చదివిన విద్యార్థులు వారి యస్.యస్.సి. వివరములను షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖాధికారి కార్యాలయంలో ,సంప్రదించి వారి వివరములను నమోదు చేసుకొవాలన్నారు. కావున అర్హత కలిగిన విద్యార్థులు యస్.యస్.సి. ధ్రువీకరణ పత్రము, మీ సేవ నుండి పొందిన కుల ధ్రువీకరణ పత్రము, మీ సేవ నుండి పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రము, వసతి గృహ విద్యార్థి అయినచో సంక్షేమ అధికారిచే ధ్రువీకరణ పత్రము,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, వికలాంగులైనచో సంబంధించిన ధ్రువీకరణ పత్రములతో ఈ–పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొవాలన్నారు. వివరములకు కార్యాలయ పనిదినములలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# బందెల అంత్యక్రియల్లో పాల్గొన్న కూరపాటి రవీందర్



చుంచుపల్లి.సూర్య (మేజర్ న్యూస్)–సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఏఐటీయూసీ నేత బందెల నర్సయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ బందెల మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. నివాళులర్పించిన వారిలో దళిత సంఘాల నాయకులు దయానంద్, మాజీ ఎంపిటిసి సలిగంటి శ్రీనివాస్, కేకే శ్రీను, పీకే కృష్ణ, నిమ్మల రాజు, దాసరి అశోక్ ఉన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్పీ రోహిత్ రాజు**
**-కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**







కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్ )- ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పి విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజు, సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం దొడ్డా భాస్కరరావు ముమ్మర ప్రచారం..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డా భాస్కరరావు శుక్రవారం ముమ్మర ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న పథకాలను ఓటర్లకు తెలియచేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు ఈ క్రమంలో పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోతున్నారు రైతు సమస్యల పరిష్కారం కోసం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా.....

**- విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బు పంపిణీ**
**- రెండు ప్రధాన పార్టీలు ఓటర్లకు తాయిలాలు**
**- వార్డుల్లో జాతరలా జరుగుతున్న పంపిణీ కార్యక్రమం**
**- రెండు రోజులుగా జరుగుతున్న అధికారులా జాడెక్కడ**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) - పార్లమెంట్కు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీల నాయకులకు సంబంధించి ముఖ్యనాయకులు ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. యేదేచ్చగా ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తున్నప్పటికి ఎన్నికల సిబ్బంది కానీ పోలీసు యంత్రాంగం కానీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల 25వ తేది నుండి ఈ నెల 11వ తేదీ వరకు బరిలో నిలిచిన ప్రధాన పార్టీల నాయకులు ప్రచార వాహనాల ద్వారా విసృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సదరు ప్రచార కార్యక్రమాలు శనివారం సాయంత్రంతో ముగియనున్నాయి. ఒకవైపు ప్రధాన పార్టీల నాయకులు ప్రచార వాహనాలపై తమ తమ పార్టీలకు సంబంధించి మ్యానిఫెస్టోలోని వివరాలను ప్రకటించడమే కాకుండా తమను గెలిపిస్తే రాష్ట్రంతో పాటు దేశంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయంటూ ఒక వైపు ఊదరకొడుతూనే మరోవైపు ప్రధాన పార్టీలకు సంబంధించి ముఖ్యనాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు డబ్బు పంపిణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 9వ తేదీ రాత్రి రెండు ప్రదాన పార్టీలకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు గుట్టుచప్పుడు కాకుండా ఎవరికి వారు ఓటర్లకు డబ్బు పంపిణి చేస్తున్న నేపథ్యంలో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని గమనించిన కొంతమంది యువకులు సంబంధిత పోలీస్‌స్టేషన్లకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్తలానికి చేరుకున్నారు. పోలీసులు వచ్చినట్లు గమనించిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పరారైనట్లు తెలిసింది. అంతేకాకుండా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా చేయడం ఎన్నికల ప్రవర్తన నియామవళికి విరుద్ధమని తెలిసినప్పటికి రాజకీయ పార్టీల నాయకులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తురన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ అదికారులకు సంబంధించి కిందిస్తాయి సిబ్బంది ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గంలోని గ్రామాల్లో పట్టణాల్లో కూడా ఓటర్ స్లిప్‌లు పంపిణి చేయడం జరిగింది. రాజకీయ నాయకులు మాత్రం ఓటర్ స్లిప్‌లు చూపించిన వారికి మాత్రమే డబ్బు పంపిణి చేస్తున్నారని విమర్శలున్నాయి. అంతేకాకుండా డబ్బు ముట్టినట్లుగా సదరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లచే తమ వద్ద ఉన్న కాగితాలపై సంతకాలు కూడా చేయించుకుంటున్నట్లు విమర్శలున్నాయి. తమ అభ్యర్థుల గెలుపు కోసం చేస్తూ ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉన్నప్పటికి యేదేచ్చగా ఇలా చేయడం ఏమిటంటూ కొంతమంది ఓటర్లు సదరు నాయకులు, కార్యకర్తలను ప్రశ్నించిన సంఘటనలు కూడా ఉన్నాయి. కొత్తగూడెం తమ పార్టీ అభ్యర్ధికి అత్యధిక ఓట్లు వస్తాయంటూ ఒకవైపు ధీమా వ్యక్తం చేస్తూనే మరోవైపు ఓటర్లను ఆకట్టుకునేందుకు డబ్బు పంపిణి చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎన్నికల సిబ్బంది కానీ పోలీసు యంత్రాంగం కానీ ఎందుకు పట్టించుకోవడం లేదని సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో 2.22 లక్షల ఓటర్లకు గాను సుమారు 70% ఓటర్లకు డబ్బు పంపిణి చేయాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. తమ పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు ఏదో మేలు చేస్తామని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పుకొని తిరిగే నాయకులు డబ్బు పంపిణిపై ఎందుకు దృష్టి సారించారని, నాయకులు ఎంచుకున్న విదానం సఫలం అవుతుందా లేదా... అన్నది వేచి చూడాల్సిందే.

# పేరు మోసిన పార్టీలకు ఓటేసి అణగారినవారి మనుగడకు ముప్పు కలిగించకండి

**-నాగ్ పూర్ సర్క్యులర్ 411 సారాంశమేమిటి?**
**-దేశంలో లౌకికవాదానికి ముప్పు వాటిల్లితే న్యాయవాదులం చూస్తూ ఊరుకోము.**
**- తేజావత్ జోగ్ రాం నాయక్, ఎం.ఏ.ఎల్.ఎల్.బి.,**
**-ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి**
**-సీరియల్ నెంబర్ 20 కుండ గుర్తు**






**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

మే 10 ఖమ్మంలో జరిగిన బైక్ ర్యాలీలో గిరిజన వేషధారణతో సాంప్రదాయ నృత్యాల నడుమ అట్టహాసంగా సాగిన ఎన్నికల ప్రచారంలో ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగ్రాం నాయక్ మాట్లాడుతూ:- తరం మారుతున్నా అణగారిన వారి ఆర్తనాద స్వరం మారట్లేదని అణగారిన వారి మభ్యపెట్టి వరాల వట్టి మూటలతో అధిక వర్ణవర్గ నాయకులు ఓట్లు కొల్లగొట్టి గద్దెనేలుతూ అదే జనాల ఆశల తొక్కుకుంటూ దేశంలో మతోన్మాద చర్యలకు పాల్పడుతూ ఈ దేశంలో మరలా ఎలక్షన్లు జరిగే అవకాశాలను నిర్జీవపరుస్తున్నారని వారి అరాచక ఫలితంగా జాతుల మధ్య వైరాలు మారణకాండలు పెచ్చురిల్లి చీకటి చట్టాలు అనేకం చేసి రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కి బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను పాతరేస్తున్నారని నేడు లౌకికవాదం నశించి ఈ భారతదేశాన్ని మరో మతతత్త్వ రాజ్యంగా మార్చే కుట్రలు జరుగుతున్నాయని ఈ కోవనే ఈ మధ్యకాలంలో నాగ్ పూర్ నుంచి ఓ అరాచకమైన సర్క్యులర్ 411 ను రిలీజ్ చేశారని ఈ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా దాని సారాంశాన్ని బయటపెట్టకుండా ఉన్నారని మరల కనుక మతవాద బూర్జువా పార్టీలకు అందలమెక్కిస్తే ఈ సర్క్యులర్ ద్వారా కొన్ని అణగారిన వర్గాలవారి జాతి మనుగడ ఈ దేశంలో ప్రశ్నార్థకమవ్వనుందని ఈ సర్క్యులర్ రిలీజ్ చేసిన పార్టీల వారు నిజమైన జాతి ప్రయోజనాల కాపాడే వారైతే ఈ నాగ్ పూర్ సర్క్యులర్ 411 యొక్క సారాంశమేమిటో రేపటిలోగా దేశ ప్రజలకు తెలియపర్చాలని ఆయన సవాల్ విసిరారు. దేశ ప్రజల హక్కులకు భంగం వాటిల్లితే ఒక సీనియర్ న్యాయవాదిగా కోర్టుల ద్వారా ప్రజా ప్రయోజనాలు కాపాడతానని చైతన్యపు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఓటేసి గెలిపిస్తే చట్టసభ దద్దరిల్లేలా ప్రజా హక్కులకై నిలబడతానని అందుకు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా జాతి దేశ ప్రయోజనాల దృష్ట్యా నాలాంటి నిస్వార్థ స్వతంత్ర అభ్యర్థిని రేపటి ఎన్నికల్లో తన కుండ గుర్తుపై అధికంగా ఓటేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో భాగమే

**- ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థిని గెలిపించండి**
**- మల్లెంపాటి అప్పారావు టిడిపి లీగల్ సెల్**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 10 ఖమ్మం నగరం తెలుగు దేశం పార్టీ ఎన్డీఏ లొ భాగస్వామిగా ఉన్నందున ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి తెలుగు దేశం కార్యకర్త కృషి చేయాలని లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మహిళా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి చుండూరు రాజ రాజేశ్వరి, జిల్లా పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి నాగార్జున, శ్రీనివాస్, జిల్లా నాయకులు పాలడుగు కృష్ణ ప్రసాద్, దొడ్డ కృష్ణారావు కోరారు. తెలుగుదేశం బద్ద శత్రువు వైసిపితో మిలాకత్ ఐయి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థికి కొంతమంది సపోర్ట్ చేయడాన్ని మేము ఖండిస్తున్నాం తెలుగు జాతి పునర్నిర్మాణం కొరకు చంద్రబాబు కృషి చేస్తావుంటే కొంతమంది స్వార్థం కొరకు పక్కదారులు పట్టడానిని మేము నిరసిస్తున్నాము ఎన్నికల సమయాన దారి తప్పి మిగతా సమయాల్లో పార్టీలో తిరగడానిని మేము వ్యతిరేకిస్తూ ఇట్టి విషయాన్ని మేము రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్ళతాం గడిసిన పదిహేను రోజులుగా పార్టీలో ఇద్దరు నాయకులు పోటీపడి వారి వారి స్వార్థ రాజకీయాల కొరకు పక్కదారులు పడుతున్నారు ఇలాంటి వారిని పట్టించుకోకుండా ప్రతి తెలుగు దేశం కార్యకర్త చంద్రబాబు బాటలో నడవాలని బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ పాటుపడాలని కోరుకుంటూ తెలుగుదేశం కుటుంబ సభ్యులను కోరడమైనది.

# శాంతి నిలయంలో ఘనంగా ఆవునూరి మాధవి జన్మదిన వేడుకకు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

మార్పు స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మధిర వాస్తవ్యులు, దుబాయ్ లో ఉంటున్న ఆవునూరి రాజేంద్రప్రసాద్ సతీమణి ఆవునూరి మాధవి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. వారి కుమారుడు ఆవునూరి వేధ రుత్వక్ శాంతి నిలయానికి 15000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛ ంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ దుబాయ్ లో ఉంటున్న ఆవునూరి మాధవి తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు.

ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. శాంతి నిలయంలో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజీలీ తదితరులు పాల్గొన్నారు.

# 52వ డివిజన్లో బిజెపి విజయం కోసం డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

మే 10 ఖమ్మం నగరం 52 వ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ ఇన్చార్జి కొప్పుల లక్ష్మీనరసింహారావు టూ టౌన్ ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ గత పది రోజులుగా అలు పెరగని బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకు తిరుగుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళా ఓటర్లను ప్రభావితం చేస్తూ ఖమ్మం నగరంలోని 52వ డివిజన్లో విస్తృతంగా బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయం ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం ప్రతీ ఒక్కరినీ ఓట్ల కోసం ప్రసన్నం చేస్తూ బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని బిజెపి అభ్యర్థి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మహిళా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి రామ సహాయం

**-రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఇండియా కూటమి సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు శుక్రవారం పిండిప్రోలు వెదుళ్ల చెరువు రమణ తండా కేశవాపురం పాపాయిగూడెం తెట్టెలపాడు దమ్మాయిగూడెం ఆయా గ్రామాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి కూసుమంచి మండలం స్థానికుడైనందున ఎంపీగా గెలిపిస్తే ఖమ్మం జిల్లాను పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడతాడని ప్రతి ఒక్క కార్యకర్త రఘురాం రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు వేగినాటి వెంకట్రావు దొండేటి సుగుణమ్మ ఖాన్ పార్టీ శ్రీదేవి ఇప్పల పుష్పవతి రేపాకుల వెంకన్న సొంటి వెంకటేశ్వర్లు దొండేటి నిర్మల్ రావు పప్పుల ఉపేందర్ రామనబోయిన రవి దొడ్డ లింగస్వామి వంగూరు వీరస్వామి బోడ పట్ల సతీష్ పొట్ల వాసయ్య కొలిచలం స్వామి నేర్సుల వెంకటేశ్వర్లు కొమ్ము వెంకన్న పోలే బోయిన ముత్తయ్య మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే10)మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్లో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కారేపల్లి మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. ప్రిన్సిపాల్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ మీడియాలో ప్రవేశాలకు పదోతరగతి పాసైన విద్యా ర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుకు 40 సీట్ల చొప్పున భర్తీ చేయటం జరుగు తుందన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు డబ్ల్యూడ బ్ల్యూడబ్ల్యూ. టీఎస్మోడల్స్కూల్స్.కామ్ లో ఈనెల 25 లోపు చేసుకోవచ్చన్నారు. రోస్టర్ మరియు పదోతరగతి మెరిట్ ఆధారంగా సీట్ల భర్తీ జరుగుతుందన్నారు.

# ఐడిఓసి, డిఆర్.డిఏ, ఖమ్మం, నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మామునూరి రాజేశ్వరరావు**

**-ప్రధాన కార్యదర్శిగా జంగం లక్ష్మణరావు**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 9 ఖమ్మం జిల్లా కలెక్టరేట్, ఖమ్మం, డి.ఆర్.డి.ఏ. హెడ్ క్వార్టర్స్ ఉద్యోగులతో నూతన కమిటీ ఏర్పాటు జిల్లా కలెక్టరేట్, ఖమ్మం, డి.ఆర్.డి.ఏ.హెడ్ క్వార్టర్స్ 80 మంది ఉద్యోగులతో ఉ న్నటువంటి డి.ఆర్.డి.ఏ., ఐకెపి-సెర్ప్, ఈజిఎస్.అవుట్ సోర్సింగ్ తదితర అన్నిర కాల క్యాడర్లతో నూతన ఆడ్ హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షులుగా మామునూరి రాజేశ్వరరావు (రాజేష్), సీనియర్ అసిస్టంట్ డి.ఆర్.డి.ఏ.ప్రధాన కార్యదర్శిగా: జంగం లక్ష్మణ్ రావు, అసిస్టంట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఐ.కె.పి.సెర్ప్.కోశాధికారిగా నోముల పద్మ, ఏ.పి ఓ.అకౌంట్స్, డి.ఆర్.డి.ఏ.ఉపాధ్యక్షులు.ఎస్. రేవతి, డి.పి.ఎం. ఐ.కె.పి.సెర్ప్.,జె. విజేత, (ఇ.జి.యస్.), కె.కిరణ్ రాయ్, సహాయ కార్యదర్శులు. నెల్లూరు అనూప్, ఎస్.బి.ఎం, ఎం.సతీష్, (ఇ.జి.యస్.) కె.శ్రీనివాస్, న్యాయ సలహాదారులు.బానోత్ దర్గయ్య, ఎం.ఏ.ఎల్. ఎల్ బి.,లింగాల జ్యోతి ప్రసన్న, ఎం.ఎ.ఎల్ .ఎల్.బి.,గౌరవ సలహాదారులు : దొడ్డ శ్రీనివాస్, డి.పి.ఎం., ఐ.కె.పి.సెర్ప్.- జి.వి.రంగారావు, సూరిం టెండెంట్, డి.ఆర్.డి.ఏ. మహిళా ప్రతినిధులు : వి.పద్మావతి, ఐ.కె.ఎ .సెర్ప్.ఆర్. సుస్మిత-(జిఎస్.), ఎండి ముజీబున్నిసా,బానోత్ స్రవంతి, ప్రచార కార్యదర్శులు : ఎం.శ్రీనివాస్, ఇజిఎస్ వి.నవీన్ కుమార్, సెర్ప్, జె.సరస్వతి, సెర్ప్- బి.గోపిలాల్, డి.ఆర్.డి.ఏ.,కార్య నిర్వాహక సభ్యులు : బి.పవన్,జె.వెంకటనారాయణ, టి.మాధవరావు, తదితరులు అధ్యక్ష, కార్యదర్శులు. ఎం.రాజేష్, జె.లక్ష్మణ్ రావు లు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (హెడ్ క్వార్టర్) లో వున్నటువంటి అన్ని విభాగాల ఐకెపి-సెర్ప్, ఈజిఎస్ అవుట్ సోర్సింగ్ తదితర 80 మంది ఉద్యోగులున్నటువంటి మా సంస్థ అభివృద్ధిలో భాగంగా మేమంతా మావిధి నిర్వహణలో భాధ్యతగా పని చేస్తామని ఏ సమస్యలు ఎదురైన టిజిఓటిఎన్.జిఓ జిల్లా కమిటీల సహకారంతో మా జిల్లా అధికారి దృష్టిలో పెట్టి సామరస్యంగా పరిష్కరించుకోవడానికి మావంతు భాధ్యత గా కృషి చేస్తామని తెలియజేయనైనది. అనుమతితో కోశాధికారి,కార్యదర్శి అధ్యక్షులు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఖమ్మం.

# బి. సి ల పై దాడి చేస్తే సహించేది లేదు

**-ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**-జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

బి.సి లపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఆర్. కృష్ణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య పై దాడి చేయటం హేయమైన చర్య అని. ఆర్. కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్నామని వారు అన్నారు. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు ఎవరూ భయపడరని ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే ఎటువంటి స్వేచ్ఛని హరింపజేసే ఇటువంటి చర్యలు దురదృష్టకరమని అందుకే మతోన్మాద పార్టీ అయినా భారతీయ జనతా పార్టీని ఈ తెలుగు రెండు రాష్ట్రాల నుంచి తరిమికొట్టాలనీ వారు పిలుపునిచ్చారు. గత కొన్ని సంవ్సరాలుగా బి. సి హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేపట్టి ,విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు.బి. సి ల జోలికి వస్తే సహించేది లేదన్నారు.ఈ



కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె రామ్మోహన్ వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయి నాగేశ్వరరావు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మ చారి,జిల్లా నాయకులు మోడేపల్లి వెంకటాచారి, పులుసు అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ సహాయం రఘు రాంరెడ్డి గెలుపుకు ప్రచారం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే10)మండల కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకు శుక్రవారం సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కారేపల్లి మండల ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల్లో మిత్రపక్షాల కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ మోడల్ ఈవీఎంలో హస్తం గుర్తుపై ఓటు వేయాలని చూపుతూ ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ తోనే సామరస్యపూర్వక సమాజం సాధ్యమమని ఓటర్లకు వివరిస్తున్నారు. బీజేపీ పాలనలో పేదల బతుకులు దయానీయంగా మారాయని, ఓట్లకు కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టటమే బీజేపీ విధానమని ఓటర్లను చైతన్యం చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని,బీఆర్ఎస్ బీజేపీ పంచన చేరటం ఖాయమని కాంగ్రెసుకు ఓటేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు వజ్జా రామారావు, పండగ



కొండయ్య, కుర్సం శ్రీను, పూనెం బాబు, చరప వీరస్వామి, టీడీపీ నాయకులు ముక్కపాటి మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు,కడియాల సుధాకర్,కుర్సం సత్యనారాయణ,భూక్యా వెంకన్న, కనికరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ఉపాధి హామీ 100 రోజుల పని కల్పించబడింది

**-హస్తం గుర్తుకు ఓటు వేసి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించండి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే వేసవికాలంలో 100 రోజుల ఉపాధి హామీ పని పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలోని రైతు కూలీలకు వేసవికాలంలో ఎలాంటి వ్యవసాయ పనులు ఉండకపోవడం వల్ల ఉపాధి కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కల్పించిందని డిసిసిబి డైరెక్టర్ , మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. కొండాయిగూడెం,.రాయగూడెం, బండిపాడు రుక్కితండా పరిసర ప్రాంతాలలో ఉపాధి హామీ పని పథకం ద్వారా వందలాది ప్రజల ను పనిచేయుచున్న ప్రాంతాలకు చేరుకుని మల్లి బాబు యాదవ్ హస్తం గుర్తుకు ఓటేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రతి వ్యక్తిని ప్రచారం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు,రైతు కూలీలకు, నిరుద్యోగులకు దళితులకు బీసీ ఎస్సీ ఎస్టీలకు ఎన్నో హామీ ఇచ్చి ప్రజల్ని మోసం చేసి %శీ%దని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు నెరవేర్చిందని, గతంలో హామీలు ఇవ్వకుండానే 108 ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ఇప్పటికీ విజయవంతం అవుతున్నాయంటే అది కాంగ్రెస్ పార్టీ చలవేనని నని, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి ఒక్కరికి ప్రయోజనం కలుగుతుందని, ఇందిరమ్మ హయాంలో, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నే ఇండ్లు కట్టుకున్నామని, రైతులకు ఉచిత విద్యుత్తు, రూపాయికి కేజీ బియ్యం లాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని, కాబట్టి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలనిమల్లి బాబు యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రవి గుగులోత్ బాసు, జరపల వాల్య, కె వెంకన్న భద్రయ్య రమేషు, చల్ల వీరబాబు చల్ల కృష్ణ, కాటంరాజు అనిల్ ఎల్లయ్య, జె సాయిరాం,భీముడు అశోక్ రాములు దేవ్ సింగ్ మరియు ఉపాధి హామీ పని పథకం కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే10)మండల పరిధిలోనే కారేపల్లి క్రాస్ రోడ్ లో గుడ్ మార్నింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రూపులోనే సభ్యుడైన పుచ్చకాయల శ్రీనివాసరావు సుజాత దంపతుల తనయు సౌజన్య జన్మదిన పురస్కరించుకొని,స్థానిక చలివేంద్రంలో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గతంలో కారేపల్లి క్రాస్ రోడ్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దహర్తిని తీరుస్తూ ప్రజల మన్నలను పొందా రు. కార్యక్రమంలో గుడ్ మార్నింగ్ గ్రూప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కించపరచి మాట్లాడితే సహించేది లేదు

-హిందూ ధర్మాన్ని కాపాడే వారికే మా మద్దతు

- వి.హెచ్.పి అధ్యక్ష కార్యదర్శులు బోనాల రామకృష్ణ నేరెళ్ల శ్రీనివాస్




ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): సనాతన హిందూ దర్మం ను కించ పరుస్తూ రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి వారిని సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనాల రామకృష్ణ నేరెళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,రాముడు సీత గురించి తెలిసి తెలియక మాట్లాడుతున్నారని,రాముడు పుట్టిన గడ్డ మీద గుడి కడితే దానిని ఎలక్షన్ టైమ్ లో వివాదం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రామమందిరం నిర్మాణానికి పీవీ నరసింహారావు ఒక కమిటీ వేశారని,భారత దేశం మీదికి వేరే రాజులూ వచ్చి దండ యాత్ర చేశారు కానీ మన రాజులూ ఎప్పుడు మరో దేశం మీద చెయ్యలేదన్నారు.రామున్ని పూజించేవారు కి మేము సపోర్ట్ చేస్తున్నామన్నారు.ఐక్యత లేకపోవడం వల్ల మెజార్టీ ఉన్న హిందువులు ను కించ పరుస్తున్నారని అన్నారు.భద్రాచలం లో ముత్యాల తాళంబ్రాలు తీసుకొచ్చేది ఏ పార్టీ వారు ఉంటే వారే తీసుకొస్తారు కానీ మతాన్ని చూడరు అని అన్నారు.రామాలయం కి తాళం వేస్తాం అంటున్నారు మళ్ళీ గుడి కట్టాలిసి వస్తే ఇటుకలతో కాదు దేనితో కడతామో అప్పుడు చెప్తాం అన్నారు.ఖమ్మం జిల్లా లో ప్రతి గ్రామం లో ప్రతి ఇంటికి రాములవారి తాళంబ్రాలు పంపించామన్నారు.ముస్లిం మతం మహిళలు త్రిబుల్ తలాక్ ను ఆహ్వానిస్తున్నారని,హిందూ దర్మం కోసం ఏ పార్టీ సపోర్ట్ చేస్తుందో దానికి సపోర్ట్ చెయ్యండి అని కోరారు.ప్రపంచం మొత్తం మన దేశం వైపు చూస్తుందని,సనాతన ధర్మాన్ని కాపాడుతాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, నేరెళ్ల శ్రీనివాస్ జిల్లా కార్యా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన కౌన్సిలర్లు

- ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం కే మా మద్దతు

- 4వ వార్డ్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ వేములపల్లి పుష్పలత



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

సార్వత్రిక ఎన్నికల సమయంలో సత్తుపల్లి టిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఇద్దరు కౌన్సిలర్లు. పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన కౌన్సిలర్ మట్ట ప్రసాద్, 17వ వార్డుకు చెందిన వేములపల్లి పుష్పలత శుక్రవారం రాజీనామా చేసి ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి తమ మద్దతంటూ పిలుపునిచ్చారు. గురువారం మట్టా ప్రసాద్ అనుచరులు సుమారు 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని గంటల వ్యవధి కూడా గడవక ముందే కౌన్సిలర్ పార్టీకి రాజీనామా చేశారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నామ నాగేశ్వరరావు గెలుపు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తుండగా ఆయన ప్రధాన అనుచరుడుగా ముద్రపడ్డ మట్టా ప్రసాద్ అనూహ్యంగా పార్టీకి రాజీనామా చేయడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతానికి తాము ఏ పార్టీలో చేరడం లేదని, కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయానికి తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. కౌన్సిలర్లతోపాటు 4, 17వ వార్డుల నుంచి వారి అనుచరులు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

# బీసీలకు పెద్దపీట వేసింది బిజెపి మాత్రమే

-కాంగ్రెస్ గెలిస్తే ఉపయోగం లేదు

-బిజెపి ఓబీసీ మోర్చా సదస్సులో నేతలు









ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్..

దేశంలో బీసీలకు న్యాయం చేసింది ఏదైనా పార్టీ ఉందంటే అది బిజెపి మాత్రమేనని పలువురు వ్యక్తులు తెలిపారు. ఏకంగా బీసీని ప్రధాన మంత్రి చేసిందన్నారు. అంతేగాక ముఖ్యమంత్రి కూడా చేస్తామని ప్రకటించిందన్నారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం నగరంలో జిల్లా ఓ.బి.సి. మోర్చా ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి వినోద్ రావు మాట్లాడారు. పదేళ్ల నుంచి అభివృద్ధి లేదని అందుకే బీజేపీ ఖమ్మంపై దృష్టి పెట్టిందన్నారు. అందుకే పార్టీ అగ్రనేతలు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కాకతీయ వంశ 22 వ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఇక్కడ ప్రచారానికి వచ్చారని తెలిపారు. కాశ్మీర్ ఇతర సమస్యలన్నీ ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ సాగుతున్నారని చెప్పారు. 400 సీట్లతో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుంది అందులో ఖమ్మం కూడా ఉండాలన్నారు. ఖమ్మం, సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర తదితర నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద హాస్పిటల్ కావాలి అక్కడి నుంచి మొబైల్ వైద్యం గ్రామాలో అందుబాటులో ఉండాలన్నారు. గడచిన ఎంపీల కృషితో పట్టణాలకు గర్వకారణమైన పరిశ్రమలు కొత్తవి రాలేదని, ఉన్నవి మూతపడుతున్నాయన్నారు . ప్రగతిలో దేశం ముందుకు వెళ్తుంది ఎంపీలు పట్టించుకోకపోవడంతో ఖమ్మం అభివృద్ధి ముందుకు సాగలేదన్నారు. ఎంపీలుగా గెలిచిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంపీలు వారి ఆస్తులు, కుటుంబ రాజకీయాలు చేశారని ఆరోపించారు. యద రాజ తథా ప్రజా చందంగా ఆయా పార్టీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు. ఒక ఛాయ్ వాలా ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. నేను ఇటీవల రాజకీ యాలకు వచ్చానని మా కుటుం బం మరెవరు రాజకీయాల్లో లేరన్నారు. ఈ గడ్డ బిడ్డగా నీకు సమస్యలు తెలుస్తాయి ఇక్కడ టికెట్ ఇచ్చి పోటీ చేయమని మోడీ చెప్పారని వివరించారు. నా వ్యాపార సంస్థల బాధ్యతలు తప్పుకొని ఇక్కడ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో సేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. ప్రతి అసెంబ్లీ కేంద్రంలో ఆఫీస్ ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఓ బి సి ప్రెసిడెంట్ వీరు గౌడ్, రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, మాధవ్, అంజయ్య, డాక్టర్ పాపారావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఒక్క అవకాశం ఇవ్వండి

- ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడండి

- నేను పక్కా లోకల్, - బి.జే.పి ఎంపి అభ్యర్థి తాండ్ర

-బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్, -భారీగా హాజరైన ప్రజలు

-తెదెపా,జనసేన,ఎం.ఆర్.పి.ఎస్ మద్దత్తు

-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెదెపా,జనసేన జెండాలు

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్









ఒక్క అవకాశం ఇవ్వండి, ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానంటూ ఓటరు ఓటు అభ్యర్థిస్తున్నారు బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు. బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీను పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగస్వామిల అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పాత సెంటర్ నుండి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి తెలుగుదేశం, జనసేన ,ఎం ఆర్ పి ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా ఆయా పార్టీల జండాలతో ర్యాలీకి మద్దతుగా వచ్చారు. అనంతరం రింగ్ సెంటర్లో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ మంచి వాళ్ళందరూ ఒక దగ్గర ఉంటే, మంచి పనులు జరుగుతాయని, ఖమ్మం అభివృద్ధి కావాలంటే కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత పాలకుల హయాంలో ఖమ్మం జిల్లాలో కాలేజ్ లు,ఆసుపత్రులు,ఐటి ఇండస్ట్రీ, రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు లాంటి మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయారని, భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే, ఖమ్మం ఏం పాపం చేసిందని ప్రశ్నించారు.ఖమ్మంలో నూతనంగా ఒక ఆసుపత్రి నిర్మాణం జరగలేదని,గత పాలకులు సత్తుపల్లి అభివృద్ధి ని మరిచారని విమర్శించారు.సత్తుపల్లి, అశ్వారావుపేట లో పామాయిల్ సాగు జరుగుతున్నా ఆ రైతులకు ప్రోత్సాహం లేదని, తనను గెలిపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అండతో ఖమ్మం జిల్లాలో పామాయిల్ బోర్డు ఏర్పాటు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల హయాంలో మంత్రులు ,ఐ.ఏ.ఎస్ అధికారులు సందర్శనకు వచ్చి పేదల కష్టాలు తెలుసుకుంటే సమస్యలు తీరేవని, అటువంటి ప్రణాళికలు ఏవి చేయలేదని మండిపడ్డారు.మూడు నెలల నుండి జిల్లాలో తిరుగుతున్నానని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, తాను గెలిచిన మరుక్షణమే పేదలకు మంచి చేయటానికి, సమస్యలు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మరొక్కసారి నరేంద్ర మోడిని గెలిపించాలని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.నేను మీ వాడినని ,ఈ గడ్డ బిడ్డనని, ఆదరించాని.నేను ఎంపి అయితే మీరంతా అయినట్లేనన్నారు,సమిష్టిగా అందరూ కలిసి ఆదరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటునానన్నారు.మీరు ఓటు వేయటమే కాకుండా మరో పదిమందితో ఓటు వేసేలా ప్రోత్సహించాలని ప్రార్థించారు. బోండాలు వేసి చపాతీలు చేసి ఆకర్షించిన తాండ్రఎన్నికల ప్రచారంలో భాగంగా తాండ్ర వినోద్ రావు ఓ టిఫిన్ సెంటర్లో బోండాలు వేసి, చపాతీలు చేసి ఓటర్లను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వర రావు, నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీను, సుదర్శన్ మిత్రా, భాస్కర్ల వీరంరాజు, ఆచంట నాగ స్వామి, మల్లూరి మోహన్, చందు, పొట్రు రామారావు, విజయ్, తెలుగుదేశం, జనసేన, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామసహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి...



**-ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**-భారత రాజ్యాంగం కాపాడబడాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యాలి**

**-ఎస్టి ఎస్సి బిసి మైనార్టీ వర్గాల రిజర్వేషన్ ఫలాలు సక్రమంగా అమలు కావాలంటే అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాధ్యమవుతుంది**

**-భారతదేశానికి శ్రీరామరక్ష కాంగ్రెస్ పార్టీ**

**-రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తో సాధ్యం**

**-ఆర్టిఐ మాజీ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్**

**కుసుమంచి,సూర్య మేజన్ న్యూస్..**

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్ర సమాచారం మాజీ కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 'కూసుమంచి' మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడడం జరిగింది. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసాయ రఘు రాం రెడ్డి గెలిపించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం గిరిజనుల ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గారి నాయకత్వంలో దేశంలో అనేక సవరణలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసారని కొనియాడారు. ఇప్పుడు దేశంలో బిజెపి నరేంద్రమోడి ప్రభుత్వం ఈ పది సంవత్సరాలలో పేద ప్రజలకు చేసింది ఏమి లేదని కేవలము మనుషుల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతూ విభజించి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తూ దేశంలో మణిపూర్ కాశ్మీర్ రాజస్థాన్ తెలంగాణ మేఘాలయం త్రిపుర లాంటి రాష్ట్రాలలో అనేక సమస్యలను సృష్టించి మత విద్వేశాలను రెచ్చకొడుతుందని వారు విమర్శించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం యువతకు ఉపాధి లేకుండా చేసి, కొంత మంది బడా పెట్టుబడిదారుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వారు విమర్శించారు. ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అంతర్గతంగా బిజెపికి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బిఆర్స్ పార్టీకి అంతర్గతంగా అవగాహన చేసుకొని ప్రచారం కొనసాగిస్తున్నాయని వారు విమర్శించారు. కావున మే 13న జరిగే ఎన్నికలలో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పల్లెల్లో, తండాలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలకు, యువతకు మేలు జరుగుతుందని విస్తృతంగా ప్రచారం నిర్వహించి రఘురాం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.మోడీ ప్రభుత్వం గరీబోళ్ల కొనుక్కునే సబ్బు మీద, బ్రెష్ మీద, కోల్ గెట్ మీద, ఆహారం మీద సూది మీద బట్టల మీద ఇలా అన్ని మౌలిక సదుపాయాల మీద జిఎస్టి పన్నులు వేసి కోట్ల రూపాయలను బడా పారిశ్రామికవేత్తలకు అంబానీ అదాని నిరోమోడి లాంటి బడా బడా నేతలకు 16 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసినారు కానీ రైతుల సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసే ధైర్యం కాలేదు అలాంటి నాయకులకు మళ్ళీ ఓటేద్దామా? అని ప్రశ్నించారు. భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని రాజ్యాంగ పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యం అవుతుందని సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో బడుగు బలహీన ఎస్టి, ఎస్సి, బిసి, హరిజన, గిరిజనులకు ఒరిగింది ఏమీ లేదని, పేద, వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. హస్తం గుర్తు – పేదోళ్లకు నేస్తం అందుకోసమే మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గాబరా గాబరా కాకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేసుకొవాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. కావున మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగాన్ని మారుస్తాం రిజర్వేషన్లు తీసేస్తామన్న మాటల్ని పటాపంచలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో భాగ్య స్వాముల ఎకావాలన్నారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు, శ్రీనివాసరావు, పెంద్ర అంజయ్య పాల్గొన్నారు.

# ఖమ్మంను పాలకులు పట్టించుకోలేదు

**-నన్ను దీవిస్తే... మోడీ ని దీవించినట్టే**

**-ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం ను పాలకులు పట్టించుకోవటం లేదని బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోర్రావు అన్నారు. నేలకొండపల్లి లో శుక్రవారం జరిగిన రోడ్ షో లో ఆయన ప్రసంగించారు.గత, ప్రస్తుతం పాలకులు ఖమ్మం అభివృద్ధి ని విస్మరించారని ఆరోపించారు.నన్ను దీవిస్తే ప్రధాని మోడీని దీవించినట్టేనని అన్నారు. అన్యాయానికి... మోడీ కి జరుగుతున్న యుద్ధం అన్నారు.ఆరు గ్యారంటీ లను పూర్తి చేయలేదని అన్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ కు ఓటు వేయవద్దని సూచించారు.ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే మోడీ కి మరోమారు అవకాశం కల్పించాలని కోరారు.దేశంలో బీజేపీ ని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.నాలుగు వందల సీట్లతో మోడీ ప్రభుత్వం ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నన్ను గెలిపిస్తే అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. దొంగ వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఖమ్మంలో బిజెపి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న రవికుమార్,చావా కిరణ్, మండల అధ్యక్షుడు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, షర్ఫుద్దీన్,మోహినుద్దీన్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్ ఆరెకట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ రఘురాంరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

**-చేతి గుర్తుకు ఓటెయ్యండి రఘురాంరెడ్డిని గెలిపించండి**

**-బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాయి గూడెం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఇంటింటా ప్రసారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు ఎప్పుడూ నిర్ణయించు ఓకున్నారని ఓటేసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు మన పార్లమెంటు అభ్యర్థి రఘురాంరెడ్డి కి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తీగ రమణయ్య,సూరేపల్లి రామారావు,తీగ రాములు,సిపిఎం నాయకుడు దుగ్గి నరసింహారావు,బోయిన చందర్రావు,శీలం బాలకృష్ణ, లింగం వేణు,ఎన్నబోయిన బ్రహ్మం,శేషయ్య మహిళ నాయకురాలు బోయిన నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ వేతనం రావట్లే....!

**-అగ్రహించిన కూలీలు...పనులు నిలిపివేత**

**-రహదారి పై రాస్తారాకో ఉపాధి కూలీలు**







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు శ్రమ కు తగ్గ వేతనాలు రావటం లేదని కూలీలు అగ్రహించారు.తొలుత పని వద్ద పనులు చేయకుండా పనులు నిలిపివేశారు.నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ లో కట్టలమ్మ చెరువు లో దాదాపు 200 మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు.కాగా పనీ కి తగ్గ కూలీ పడటం లేదని శుక్రవారం కూలీలు పనులు చేయకుండా నిరసన వ్యక్తం చేశారు.ఎండ తీవ్రత కు పనులు చేస్తున్నా... పట్టించుకోవటం లేదని అగ్రహం తో ఖమ్మం-కోదాడ రహదారి పై రాస్తారాకో నిర్వహించారు. ఖమ్మం-కోదాడ రహదారి పై వాహనాలు నిలిచిపోయాయి.ఘటనా స్థలం కు పోలీసులు చేరుకుని ఆందోళనకారులను ఒప్పించి నిరసనను విరమింపచేశారు.ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ... చేసిన పనికి కూలి సరిపడా అందడం లేదని ఆగ్రహించారు. ఒకే గుంపులు పనిచేసే వారికి కూడా వేరువేరుగా వేతనాలు పడుతుండడంతో మండిపడ్డారు.ఇలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో నిబంధన ఉల్లంఘించి రాస్తారోకో చేయడంతో పలువురు కూలీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ - బిఆర్ఎస్ పార్టీ మాకు సమాన దూరం

## -ఎన్డీఏ కూటమిలో భాగమే

## -బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కే టిడిపి మద్దతు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 10 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా తెలుగు తమ్ములారా గుర్తించండి...! కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వైయస్సార్సీపీ కి ఓటు వేసినట్టే, నామకు ఓటు వేస్తే కేసిఆర్ కు వేసినట్టే, టీడీపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు ఇక్కడ తెలంగాణలో ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకి మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం కాంగ్రెస్ నాయకులు గానీ బిఆర్ఎస్ నాయకులు కానీ తెలుగుదేశంపార్టీ మద్దతు కోరే హక్కులేదు... ఏ హక్కుతో మా జెండాలు పెట్టుకొని తిరుగుతున్నారు, ఇంగిత జ్ఞానం లేదా...! అవసరం వచ్చినప్పుడే మా చుట్టూ ప్రదక్షణలు చేస్తారా...! మొన్న నామ నాగేశ్వరావు పార్టీ కార్యాలయానికి వచ్చి టీడిపి మద్దతు కోరారు అంతకు ముందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి వచ్చి టీడిపి మద్దతు కోరారు...ఏ హక్కుతో అడిగారు ఆంధ్రాలో చంద్రబాబు నాయుడు అరెస్టై 50 రోజులు జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఏరోజైనా ఖండించారు..? ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులకి బిఆర్ఎస్ నాయకులకు తెలుగుదేశంపార్టీ మద్దతు అవసరం ఉంటుంది..?కెసిఆర్ గానీ కేటీఆర్ గానీ ఏ రోజైనా బాబు అక్రమ అరెస్టును ఖండించార...? నిన్నగాక మొన్న తండ్రి కొడుకులు మీడియా ముందు మళ్లీ జగనే గెలవబోతున్నాడని మాట్లాడారు..

ఆ మాటలు దేనికి సంకేతం...? అదే నామ నాగేశ్వరరావు కుల సంఘాలను రెచ్చగొడుతూ మాకు మద్దతుగా పలకాలని కోరుతున్నారు రాజకీయాల్లో కుల మతాలకు తావు లేదు కులాన్ని గాని మతాన్ని గాని చూసి ఓటు వేయరు తెలుగుదేశంపార్టీ టిఆర్ఎస్ పార్టీని మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా బొంద పెట్టిందో చూశారుగా మీకు దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు నాయుడు గెలవాలని మీడియా ముందు ప్రకటన ఇవ్వండి కాంగ్రెస్ నాయకులకు ఒక సూటి ప్రశ్న...? మొన్న అసెంబ్లీ ఎన్నికలలో మీకు మద్దతు పలికింది కేవలం కేసిఆర్ ను గద్దెదించడానికే బిఆర్ఎస్ ఓడించడానికని నడుం కట్టింది పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి ఇప్పుడు మా చుట్టూ మా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు స్థానిక సంస్థల్లో మీకు అది ఇస్తా ఇది ఇస్తా అని ప్రలోభ పెడుతున్నారు మీలోనే నాలుగైదు గ్రూపులు ఉన్నాయి ఎన్డీఏలో భాగస్వామ్యంలో ఉన్నాము కాబట్టే గమనించి బిజెపి అభ్యర్థిని గెలిపించండి.

# బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన కౌన్సిలర్లు

**- ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం కే మా మద్దతు**

**- 4వ వార్డ్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ వేములపల్లి పుష్పలత**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికల సమయంలో సత్తుపల్లి టిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఇద్దరు కౌన్సిలర్లు. పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన కౌన్సిలర్ మట్ట ప్రసాద్, 17వ వార్డుకు చెందిన వేములపల్లి పుష్పలత శుక్రవారం రాజీనామా చేసి ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి తమ మద్దతంటూ పిలుపునిచ్చారు. గురువారం మట్టా ప్రసాద్ అనుచరులు సుమారు 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని గంటల వ్యవధి కూడా గడవక ముందే కౌన్సిలర్ పార్టీకి రాజీనామా చేశారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నామ నాగేశ్వరరావు గెలుపు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తుండగా ఆయన ప్రధాన అనుచరుడుగా ముద్రపడ్డ మట్టా ప్రసాద్ అనూహ్యంగా పార్టీకి రాజీనామా చేయడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతానికి తాము ఏ పార్టీలో చేరడం లేదని, కాంగ్రెస్ అభ్యర్థి రామసాహానికి తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. కౌన్సిలర్లతో పాటు 4, 17వ వార్డుల నుంచి వారి అనుచరులు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

# ఆర్ కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఖబర్దార్ బీసీ వ్యతిరేకుల్లారా**

**- జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బి. సి నేత ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామ మూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్యపై దుండగులు దాడి చేశారన్నారు. ఆర్. కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్న అన్నారు. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు చేస్తే ఎవరూ భయపడరని ప్రజలు దాడి చేసిన వ్యక్తిని చేయించిన వారినికఠినంగా శిక్షించాలని, ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఆర్ కృష్ణన్న చేస్తున్న ప్రచారానికి లభిస్తున్న విశేష ప్రజాదరణ , ఆయన వెంట నడుస్తున్న బీసీ శ్రేణులను చూసి కడుపు మంటతో ఈ దాడి జరిపారన్నారు. భౌతిక దాడులకు పాల్పడితే తిరిగి ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. కృష్ణయ్య పైదాడి యావత్ దేశంలోని 70 కోట్ల మంది బీసీలపై దాడి అని భావిస్తున్నామన్నారు.కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా బీసీలు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అధికారంలో వాటా కోసం పోరాడి 12 వేలకు పైగా ఉద్యమాలు చేశారు బీసీలు చదువుకోవడానికి రెండు రాష్ట్రాలలో 600 బి.సి.హాస్టల్స్ , 1500 ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయించారని ,అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కీం పెట్టించారన్నారు. అధికారంలో వాటా పంచాయతీరాజ్ మున్సిపాలిటీ ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లు పెట్టించారని ,ఎన్నో త్యాగాలు చేసిన ఉన్నత విద్యావంతుడు నిత్యం ప్రతిరోజు బీసీ అభివృద్ధి కోసమే పోరాడుతుంటే ఓర్వలేక దాడి చేస్తారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి మాట్లాడుతూ13న జరగబోయే ఎన్నికల రోజున బహుజన వాదులంతా ఈ దాడిని గుర్తుంచుకొని ,బీసీ వ్యతిరేకులకు మీ ఓటు ద్వారా సమాధానం చెప్పాలన్నారు

దాడుల నేపథ్యంలో ఆర్ కృష్ణన్నకు మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ ను డిమాండ్ చేశారు.దాడిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టాలని అన్ని డివిజన్ మండల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ జిల్లా ప్రచార కార్యదర్శి మొరం పాపారావు రాష్ట్ర కార్యదర్శి అనసూయ చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ సావిడి శ్రీనివాస్ తతలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 50 కుటుంబాలు

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన సుమారు 50 కుటుంబాలు రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి దయానంద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో జొన్నలగడ్డ రాజు,జొన్నలగడ్డ సుందర్రావు జొన్నగడ్డ కృపానందం జొన్నలగడ్డ ఏసోబు, అయినంపూడి రవి, అయినంపూడి సాయికుమార్, జొన్నలగడ్డ రవికుమార్, జొన్నలగడ్డ కోటి, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ చల్లగుండ్ల నర్సింహరావు,కమల్ పాషా,గాదే చెన్నారావు,ఐ.శ్రీను, కరుణాకర్ తదితరులున్నారు.

# రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా భూక్యా చందర్ రాథోడ్.**



**ఖమ్మం (సూర్య బ్యూరో**

రఘునాథ పాలెం మండలం లోని పరికలబోడు తండాలో రాథోడ్ , తేజావత్ మంగీలాల్ ఆధ్వర్యంలోబీ పాటుగా 120 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి , ఈ పువ్వాల దుర్గాప్రసాద్ నగర పార్టీ అధ్యక్షులు జావిద్ గ్రామ ముఖ్య నాయకులు ఉన్నారు. చేరిన వారిలో బానోత్ శ్రీను, ధరావత్ దేవా ధరావత్ మోతిలాల్,తెజవత్ రంజిత్, భూక్య బిక్కు,భూక్యా గాంధీ, మూడు మోహన్, నాగ సురేష్, మోహన్, భాష భూక్యా భాష , తేజ చందులాల్ దయాజ్ మోహన్లాల్ తేజ గాంధీ భూక్యా సూర్య భూక్యా రమేష్, ధరవత్ బానోత్ స్వామి, స్వామి,భూక్య గోరు, భూక్య గమాట,మోహన్, కాన భాష, తేజ రామారావు, వీరు భాష,సోమల,కిడా ఈరియా నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థికి

## - ఖమ్మం టిడిపి నగర కమిటీ మద్దతు

## -వడెం విజయ్ టిడిపి నగర అధ్యక్షులు



**ఖమ్మం (సూర్య బ్యూరో**

ఖమ్మం 9వ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ లోకసభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి మద్దతుగా తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డివిజన్లోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డేం విజయ్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, టిఎన్టియుసి రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి భాస్కరరావు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిలు పారిస్ వెంకన్న, గుండె పిన్ని నాగేశ్వరావు, 9వ డివిజన్ అధ్యక్షుడు కోవెలమూడి జగదీష్ డివిజన్లోని తెలుగుదేశం కాంగ్రెస్ సిపిఎం కార్యకర్తలు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.